

స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామకాటయ్యగారు కీర్తిశేషులు : నెల్లూరు శ్రీరామమూర్తి

సమీక్ష

సంపుటి : 79 సంచిక 37 12-9-2008 శుక్రవారం 16 పేజీలు వెల : రూ. 5/-



a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

కులాల వారీగా గాలాలు!

రాష్ట్ర రాజకీయం రోజు రోజుకు సంక్లిష్టం కావడం అన్ని పార్టీలను కలత పెడుతున్నది. రాజకీయం ఏ తీరుకు మళ్లుతున్నదో, ఏ రూపం ధరిస్తున్నదో ఎవరికీ అంతుబట్టడం లేదు. ఏమి చేస్తే రేపటి ఎన్నికలలో ఓటు చేస్తారో, ఏ వల విసిరితే చేతికి చిక్కుతారో ఏ పార్టీకీ అర్థం కావడం లేదన్నది నిజం. ఒక విధమైన ఆయోమయం, గందరగోళం, అనిశ్చిత స్థితి రాజ్యం చేస్తున్నాయి.

మూడు పార్టీలు అధికారం కోసం గుంట దగ్గర నక్కల వలె వేచి వున్నాయి. కాంగ్రెస్‌కు తమ పథకాల మీద నమ్మకం. తెలుగుదేశానికి తాము ఏర్పాటు చేస్తున్న మహాకూటమి మీద విశ్వాసం.


కమ్మ కులస్తుల కోర్కెలు తీర్చను రెడీ!


మహాకూటమి, బాలకృష్ణాదులతో సిద్ధం.


గ్లామరుకు తోడు సామాజిక న్యాయం అదనపు బలం.

ప్రజా రాజ్యానికి సినిమా గ్లామర్ మీద గురి. అయితే అందరిలోనూ గుబులు వుంది. తమ అంచనాలు, తమ ఆశలు, తమ వాంఛితాలు తీరుతాయో లేదో అన్న శంక మనసును మెలి పెడుతున్నది.

చిరంజీవి రాజకీయ ప్రవేశం జరగకుంటే రాష్ట్రంలో పరిస్థితి వేరుగా వుండేది. రాజశేఖరరెడ్డి పథకాల మీద కాంగ్రెస్ పార్టీ, రాజశేఖరరెడ్డి అవినీతి మీద తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమరం నడిపి వుండేవి. ప్రజలు ఏదో ఒకవైపు తీర్పు చెప్పి వుండేవారు. ఇప్పుడు పానకంలో పుడకవలె చిరంజీవి వచ్చి మధ్యలో కూర్చున్నాడు. మొత్తం రాజకీయాన్ని అయోమయంలోకి నెట్టాడు. ఎవరు గెలుస్తారో, ఎవరు ఓడుతారో ఎంత తలపండిన రాజకీయ పరిశీలకుడైనా చెప్పలేని సంక్లిష్ట స్థితి సృష్టించాడు.

ఒక నెల క్రితం వరకు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చాలా ధైర్యంగా వుండినాడు. తన పథకాలు తనకు ఓట్ల వర్షం కురిపిస్తాయని ధీమాతో కనిపించాడు. ప్రజలు తనను దేముడిగా చూస్తున్నారని, తనకు తప్ప వేరొకరికి ఓటు చేస్తే తమకు పాపం చుట్టుకొంటుందని భావిస్తున్నారని చెప్తుండేవాడు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఎంత మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా, 230 స్థానాలు వస్తాయని ప్రతి సమావేశంలో బల్లగుద్ది వాదనలు చేస్తున్నా, ఆయనలోను అనుమానపు బీజాలు మొలకలెత్తుతున్నాయన్నది నిజం. ఆషామాషీగా తీసుకొంటే కొంప మునుగుతుందన్న భీతి ఆయనలో స్పష్టంగా కనిపిస్తున్నది. అందువల్లనే ఆరునెలల ముందుగా ఎన్నికల సన్నాహాలు ప్రారంభించాడు. తన మీద తనకు పూర్తి నమ్మకం వుంటే, తన పథకాల మీద విశ్వాసం వుంటే, ఇంత ముందుగా ఎన్నికల గోల పెట్టుకోవల్సిన అగత్యం ఎంత మాత్రం లేదు. అవి లేనందు వల్లనే, ప్రజాదరణ లేని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు నచ్చచెప్పి, పోటీ నుంచి విరమింప చేయడానికి ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలు పెట్టాడు. వారి వల్ల జనంలో వచ్చే వ్యతిరేకత కూడా తనకు ప్రమాదం కావచ్చునన్న భయమే అందుకు కారణం. ఆయనలో రోజు రోజుకు పెరిగిపోతున్న అభద్రతాభావానికి, ఓటమి భయానికి ఇదొక సంకేతం. సోనియాగాంధీని యాభైరోజుల కొకసారి ఆంధ్రాకు పట్టుకొచ్చి, భారీ బహిరంగ సభలు నిర్వహించడంలోని ఆంతర్యం కూడా అదే.

రాజశేఖరరెడ్డి అవినీతి అనే ఏకైక అంశం మీద ప్రజలలోకి వెళ్తే చాలు, ప్రభుత్వాన్ని పడదోసి, తాను గద్దె ఎక్కవచ్చుననే ధీమాతో వుండినాడు చంద్రబాబు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని ఆయనకు బాగా అర్థమైంది. అందువల్లనే ఎన్ని పార్టీలు కల్సి వస్తే అన్నిటినీ కలుపుకొని పోవాలని ఆరాటపడుతున్నాడు. కమ్యూనిస్టుల దయ కోసం ప్రాకులాడుతున్నాడు. ప్రత్యేక తెలంగాణా సిద్ధాంతపరంగా ఆయనకు గిట్టని విషయం. చిన్న రాష్ట్రాల వల్ల శాంతి భద్రతల సమస్య పెరిగిపోతుందని, అభివృద్ధి మందగిస్తుందని పలు మార్లు చెప్పాడు. కానీ ఇప్పుడు తెలంగాణా వేర్పాటువాదంతో రాజీపడి టిఆర్ఎస్‌ను తమ మహాకూటమిలో కలుపుకోవడానికి సిద్ధపడుతున్నాడు. మాయావతి బిఎస్పిని కూడా మచ్చిక చేసుకోవాలని చూస్తున్నాడు. గడ్డిపోచలతో తాడు పేనితే తప్ప ఏనుగు వంటి వైఎస్‌ను కట్టడి చేయడం సాధ్యమయ్యే పనికాదన్న నిశ్చయానికి వచ్చేశాడు. అంత పెద్ద కూటమి మీద కూడా చంద్రబాబులో పూర్తి నమ్మకం లేదు. అందువల్లనే బాలకృష్ణ, హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణరామ్, తారకరత్న, మురళీమోహన్ తదితర తారాగణాన్నంతా రంగంలోకి దింపుతున్నాడు.

ప్రధాన పార్టీలు రెండూ ఇంతగా భయపడిపోవడానికి కారణం చిరంజీవి. కేవలం సినిమా గ్లామర్ అయితే అంతగా వారిని బిత్తరపెట్టే అవకాశం చిరంజీవికి వుండేది కాదు. ఆయనకున్న గ్లామర్‌తో సమానంగా జనంలో రాజశేఖరరెడ్డికి అభిమానం వుంది. చంద్రబాబు వద్ద బాలకృష్ణాదులు వున్నారు. అయితే చిరంజీవి పలవరిస్తున్న సామాజిక న్యాయం అనే నినాదం అన్ని పార్టీలనూ గత్తర పెడుతున్నాయి. ఆ ఒక్క మాటతో రాజకీయతీరే మారిపోయింది.

ఒక్క దామోదరం సంజీవయ్యను మినహాయిస్తే, రాష్ట్రంలో ఇప్పటివరకు రాజ్యం చేసిన ముఖ్యమంత్రులంతా అగ్రవర్ణాల వారే. అందులోనూ వెంగళరావు, పివి.నరసింహారావులు తప్ప తతిమా వారంతా రెడ్డి, కమ్మ కులాలకు చెందినవారు. రాష్ట్ర జనాభాలో ఈ రెండు కులాల సంఖ్య చాలా కొంచెం. మహా అయితే రెండూ కల్సి పదిపన్నెండు శాతం మించవు. అధికారం మాత్రం వారికే శాశ్వతంగా దత్తత అవుతుంది. జనాభాలో అత్యధిక సంఖ్యలో వున్న తతిమా కులాలలో ఈ అసంతృప్తి చాలాకాలం నుంచి వెల్లడౌతూనే వుంది. కానీ ఆ అసమానతను తొలగించే అవకాశం మాత్రం ఎప్పుడూ రాలేదు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అగ్రనేతలూ ఈ రెండు కులాలకు చెందిన వారు కావడమే అందుకు కారణం. ఏవో నాలుగు టిక్కెట్లు, ఒకటి రెండు మంత్రి పదవులు ఇచ్చి, అన్ని కులాలకు అధికారం పంచుతున్నామని చెప్పి, ఇంత కాలం కాలక్షేపం చేశాయి రాజకీయ పార్టీలు.

రాష్ట్ర రాజకీయం మొత్తం కులాలమయమై పోతున్నది. ఎన్నికలకు ఆరు నెలల ముందు తమ కులం పట్ల ప్రధాన రాజకీయ పార్టీలలో ఇంత ప్రేమ పుట్టుకొని రావడానికి ఎవరు కారణమో తెలుసుకోలేనంత అమాయకులు కాదు ఈ కులాల వారు.

ఇప్పుడు చిరంజీవి రంగ ప్రవేశం చేశాడు. ఆయనది కాపు కులం. కోస్తాలో అది కూడా అగ్రకులం క్రిందే లెక్క కానీ రాష్ట్రంలోని వెనుకబడిన కులాల వారందరూ ఆయన్ను అగ్రకుల నాయకుడిగా కాక, వెనుకబడిన వారి ప్రతినిధిగా చూస్తున్నారు. ఇంతకాలానికి తమకూ రాజ్యాధికారం దక్కిందన్న సంతృప్తి కల్గించే నేతగా భావిస్తున్నారు.

ఈ భావనే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిని అధికంగా భయపెడుతున్నది. చిరంజీవి సామాజిక న్యాయం అనే నినాదాన్ని లేవనెత్తిన రోజు నుంచి, తాను అమలు చేస్తున్న పథకాలు, ప్రయోజనాలు వెనక్కు వెళ్లి, కులాల ప్రస్తావన ముందుకు రావడం బాగానే గ్రహించారాయన. రేపటి పోరాటంలో కులమనే పాశుపతాస్త్రం ముందు తన పథకాలు దిగదుడుపు అవుతాయని విజం అర్థం చేసుకున్నాడు. అందువల్లనే వ్యూహం మార్చి కులాల వారీగా గాలం వేసేందుకు దారులు వెతుకుతున్నారు.

కాపు కులం వారిని చిరంజీవి ప్రజారాజ్యం ఆకర్షణకు లోబడకుండా చేయడానికి, బిసి జాబితాలో చేరుస్తామని ప్రకటించాడు. పశ్చిమగోదావరి జిల్లాల నుంచి ఒరిస్సా సరిహద్దు వరకు అన్ని జిల్లాలలో కాపు కుల ప్రభావం జాస్తి. గత ఎన్నికలలో వారంతా కాంగ్రెస్‌ను ఆదరించారు. అంత పెద్ద కులం ఒక్కసారిగా తమనుంచి నిష్క్రమిస్తే ఏమి జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తెలంగాణాలోని చాలా జిల్లాలలో కూడా ఈ కులం ప్రాబల్యం వుంది. నెల్లూరు, తిరుపతి, ఒంగోలు వంటి పట్టణ ప్రాంతాలలో కూడా వారిదే ఆధిక్యత. ఈ అన్ని స్థానాలు గత ఎన్నికలలో కాంగ్రెస్ ఖాతాలోనికి వచ్చాయి. ఇప్పుడు వలె తెంచుకొని వెళ్లి పోబోతున్నాయి.

మరొకప్రక్క కమ్మ కులం మొత్తం తమను శత్రువులుగా చూసే పరిస్థితి కలగడం, వారికి చంద్రబాబు ఏకైక ప్రతినిధిగా నిలవడం ముఖ్యమంత్రిని కలవర పెడుతున్నది. కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో వారి పాత్ర ఏమిటో తెల్సిన సంగతే. ఇటు కమ్మ, అటు కాపు కులాలు రెండూ తమకు దూరమైతే, ఈ మూడు జిల్లాలలో కాంగ్రెస్‌కు ఒక్క

తొరవ 16వ పేజీలో

BDS 5.5 లక్షలతో 5 సంవత్సరాలలో (1.10X5 సం.) 3 సీట్లు మాత్రమే
MBBS 25.5 లక్షలతో 5 సంవత్సరాలలో 13+2.5+2.5+2.5+2.5
B.Tech NO DONATION * ONLY FEE ECE CSE EEE IT Rs. 30,000/- సం.
92464 88688
92464 28028
CARE EDUCATIONAL CONSULTANCY VRO CENTRE, NELLORE.

70 ఏళ్లక్రితం ఈ వారం

నెల్లూరు కాంగ్రెస్ గొడవలు

ప్రెసిడెంటు బొమ్మా శేషారెడ్డిగారు కాంగ్రెస్ సభ్యులను చేర్చు దరఖాస్తు ఫారాలు తన పక్షం వారికి తప్ప మరెవ్వరికి ధారాళంగా ఇవ్వడంలేదని పెద్దగోల.

***

పహారా హుషార్: అధ్యక్షుడి పక్షం వార్ని తప్ప కాంగ్రెస్‌లోనికి మరెవ్వర్ని రానీకుండా చేయడానికి పన్నాగాలు పన్నుతున్నారు జాగ్రత్త!

***

ప్రెసిడెంటు గారికి మేనేజర్ మీద ఉన్నంత నమ్మకం జనరల్ కార్యదర్శి మీద లేదు. ఆఫీసు రహస్యాలు సెక్రటరీకి తెలుపకూడదని ఉత్తరువులేమైనా ఉన్నవి కాబోలు.

16-9-1938

పేజీలు: 12 వెల: అర్ధణా

***

జిల్లా కాంగ్రెస్ కార్యసంఘ సభ్యులు బాదం రామయ్య గుప్త రాజీనామా పంపిస్తూ రాజీనామాకు కారణాలు కమిటీ మీటింగ్‌లో కొందరు సభ్యులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనీ, బూతు, బండు మాట్లాడుతున్నారనీ, మొదలైనవి వుదహరించాడు. కమిటీ వారు కండ్లెర్రజేసి, రాజీనామాను వూరికే అంగీకరించక కమిటీ వారి మీద ఆరోపణలు చేసినందుకు అతని చర్యలు గర్హిస్తున్నామని గూడా తీర్మానించారట. అది చాలా అసభ్యంగా వుంది. కమిటీ మీటింగ్‌లో ఒక సభ్యుడు బాధ్యత గల ఒక మంత్రి మీద తుంటరి పిల్లవాండ్లు కల్పించిన ఆధారరహితమైన వదంతుల నాస్కారం చేసుకొని డిసిప్లీనరీ ఆక్షన్ తీసుకోమని ఒక తీర్మానం తేవడం, సభ్యుల ఎదుట ఆ మంత్రిని నీచాతినీచంగా మాట్లాడడం, బూతు, బండు ప్రసంగించడం, దాన్ని ప్రెసిడెంటు కట్టుబాటు చేయలేక భయపడిపోవడం అట్లా వుంచి ఈ దురన్యాయాన్ని గర్హిస్తూ ఒక సభ్యుడు రాజీనామా పంపిస్తే అతని చర్యను గర్హిస్తున్నామని తీర్మానించడమా?

ఎన్ని సింగూరులు

పశ్చిమ బెంగాల్‌లో టాటా వారి నానో కారు ప్రాజెక్ట్ వివాదాల సుడిగుండం నుంచి బయటపడలేక పోతున్నది. సింగూరు అనే గ్రామంలో వారికోసం రైతుల నుంచి భూసేకరణ జరిపింది వామపక్ష ప్రభుత్వం. రైతులలో కొందరికి తమ భూమి ఇవ్వడం ఇష్టం లేదు. బెంగాల్ పెద్దలిగా పేరు పొందిన మమతా బెనర్జీ ఆ రైతులకు అండగా నిలిచింది. పోలీసు తూటాలు పేల్చినా, వందలాది మందిని అరెస్టు చేసినా, కమ్యూనిస్టు రౌడీలతో కొట్టించినా, వ్యతిరేక ఉద్యమాలు చేసినా చలించలేదు. రైతుల ఇష్టానికి వ్యతిరేకంగా భూమి సేకరించడానికి లేదని మంకు పట్టారామె. కడివెడంత గుమ్మడికాయ కత్తి పీటకు లోకువైనట్లు తయారయ్యింది పరిస్థితి. మహా శక్తివంతమనుకున్న మార్క్సిస్ట్ ప్రభుత్వం, బెనర్జీ దెబ్బకు తాళలేక గవర్నర్ గోపాలకృష్ణ గాంధీని శరణు చొచ్చింది. ఆయన మమతాను పిలిపించి, మమకారంగా మాట్లాడి, రాజీ కుదిర్చారు. అయితే ఆ రాజీ సూత్రం ప్రకారం టాటా కార్ల ఫ్యాక్టరీకి ఇచ్చిన భూమిలో 300 ఎకరాలు వెనక్కు తీసుకుని, రైతులకు ఇవ్వాలి. అందుకు టాటా కంపెనీ సిద్ధంగా లేదు. తాము అన్ని వసతులు ఏర్పాటు చేసుకున్న భూమిని వెనక్కు అడిగితే, మొత్తం ఫ్యాక్టరీనే బెంగాల్ నుంచి తరలించి వేస్తామని బెదరిస్తున్నది టాటా యాజమాన్యం. ఆ పరిస్థితే వస్తే మా రాష్ట్రానికి రమ్మని దేశంలోని ముఖ్యమంత్రులందరూ వారిని ఆహ్వానిస్తున్నారు.

ఇంతచేసి సింగూరులో వివాదంలో పడిన భూమి కేవలం 300 ఎకరాలు మాత్రమే. మన రాష్ట్రంలో వైఎస్. రాజశేఖరరెడ్డి గత నాలుగేళ్లలో మూడు లక్షల ఎకరాల భూమి పారిశ్రామికులకు పంచి పెట్టారు. మరొక పది లక్షల ఎకరాల వరకు భూములను పారిశ్రామికులకు ఇవ్వడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. వీటిలో అధిక భాగం రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా సేకరించినవే. ఔటర్ రింగ్ రోడ్డు, కాకినాడ పెట్రో కారిడార్, కృష్ణపట్నం ఓడరేవులో ఉప్పు కొటార్లు, నిజాంపట్నం ఓడరేవు, అరకులోయ ఏజన్సీ ప్రాంతంలో బాక్సైట్ గనులు, హైదరాబాద్ సమీపంలో ఫార్మా సిటీ, గోల్ఫ్ కోర్టు, విశాఖలోని యారాడ కొండలు, టెక్కలి సముద్ర తీరంలో టైటానియం గనులు ఇట్లా చెప్పుకొంటూ పోతే లెక్కలేనన్ని ప్రైవేటు ప్రాజెక్టులకు పారిశ్రామికులు అడిగిన దానికంటే అధికంగా భూములు పంచుతున్నది మన రాష్ట్ర ప్రభుత్వం. ఆ భూసేకరణ వేలాది రైతు కుటుంబాలను సర్వనాశనం చేస్తున్నాయి. ఇది అన్యాయమని రైతులు పెడుతున్న ఘోష, అరణ్యరోదనగా మిగిలి పోతున్నది. ప్రతిపక్షాలు నామ మాత్రంగానే పత్రికా ప్రకటనలు ఇవ్వడం తప్ప ఈ దురన్యాయాన్ని ఒక ఉద్యమరూపంలోకి మలచలేక పోతున్నాయి. ఆయా పారిశ్రామికవేత్తలతో ప్రతిపక్షాలకూ లావాదేవీలు వుండడమే అందుకు కారణమనడం నిజం. రైతుల పక్షాన నిలవగలిగితే మన రాష్ట్రంలో జిల్లాకో సింగూరు కన్పిస్తుంది.

ఇక్కడ రెండు అంశాలు పరిశీలించాలి. పరిశ్రమలు పెట్టాలంటే భూములు కావాలి. ప్రభుత్వం దగ్గర లేనప్పుడు రైతుల నుంచి సేకరించకుంటే పారిశ్రామికాభివృద్ధి ఎట్లా అనేది ముఖ్యమంత్రుల ప్రశ్న. అయితే అందుకోసం రైతులు తమ జీవనాధారాన్ని త్యాగం చేయాలన్న వాదన ఎంతవరకు సమంజసం. పరిహారం ఇస్తున్నాము కదా అనేది కన్నీటి తుడుపు మాట. ప్రభుత్వం ఇచ్చే పరిహారం, ఆ సమీపంలో వేరొక భూమి కొనేందుకు ఎంత మాత్రం సరిపోదు. ఆ రైతు వూరు విడిచి వెళ్లాలి, లేకుంటే ఇతర వృత్తులకు మారిపోవాలి. జీవితకాలం వ్యవసాయం మీద ఆధారపడిన వాడు, అది తప్ప మరొకటి తెలియని వాడు ఇతర వృత్తులు, వ్యాపారాలకు మరలడం అంటే నీళ్లలోని చేపను ఒడ్డున వేయడం వంటిదే. అందువల్లనే భూసేకరణలో పరిహారం అందుకున్న రైతు కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి.

ఈ సమస్యకు రెండు కోణాలున్నాయి. భూమి లేనిదే కొత్తగా పరిశ్రమలెక్కడ పెట్టాలన్నది ప్రభుత్వ కోణం. ఎవరో పెట్టే పరిశ్రమల కోసం తమ భూములు ఎందుకు త్యాగం చేయాలన్నది రైతు కోణం. రెండూ సమంజసమైనవే. పరిశ్రమలు పెట్టాలనుకొనే పారిశ్రామికవేత్తలు తమకు కావాల్సిన భూమిని తామే సేకరించుకొంటే రైతుకు నష్టం జరగదు. కానీ బ్రిటీష్ వారు ఒకటిన్నర శతాబ్దం క్రితం తమ స్వార్థం కోసం ప్రవేశపెట్టిన క్రూరమైన భూసేకరణ చట్టాన్ని ఇప్పటి ప్రభుత్వాలు రైతుల మీద రుద్దడం సామాజిక న్యాయం అనిపించుకోదు. బలవంతంగా భూములు సేకరించినప్పుడు, ఆ భూమిలో జరిగే ఆర్థికాభివృద్ధిలో రైతుకూ వాటా ఇవ్వడం న్యాయం. సుప్రీంకోర్టు కూడా అదే తీర్పు చెప్పింది. కానీ ఒక్క ప్రభుత్వం కూడా దాన్ని ఆచరించడం లేదు.

సింగూరులో రైతుల పక్షాన నిలబడిన మమతా బెనర్జీ వంటి నేతలు మనకు లేకపోవడం మన రైతులు చేసుకున్న దురదృష్టం. ఆ మాత్రం తెగింపు, పట్టుదల, త్యాగగుణం, స్వార్థరహిత రాజకీయశైలి కల్గిన నేతలు మన రాష్ట్రంలో వుండి వుంటే ఇంత మంది నయా జమీందారులు పుట్టుకొని వచ్చి వుండేవారు కాదు. వేలాది రైతు కుటుంబాలు వీధినపడి వుండేవి కావు.

50 ఏళ్లక్రితం ఈ వారం

నెల్లూరులో పట్టపగలు హత్య

గత 30వ తేదీ నెల్లూరు కొత్త హాలు సమీపంలో ములుమూడి వాసి కండె రామకృష్ణయ్య హత్య గావింపబడిన సందర్భంలో, ముద్దాయిలుగా అనుమానింపబడి, పోలీసుచే కేసు రిజిస్టర్ చేయబడిన ముగ్గురులో ప్రధాన వ్యక్తిగా పరిగణింపబడుతున్న కర్రం కృష్ణయ్య 12వ తేదీ ఉదయం ఐదు గంటలకు కావలి తాలూకు గ్రామమైన మనుబోలు పాడులో కోటారెడ్డి గారి రోశయ్య ఇంటిలో ఆరుబయట నిద్రబోతుండగా, బుచ్చి సబ్‌యిన్స్‌పెక్టరు ప్రేమయ్య గారిచే అరెస్టు గావించబడినట్లు తెలుస్తున్నది.

12-9-1958

పేజీలు: 12 వెల: 0-3-0

ఐదువేల రూపాయల గంజాయి పట్టుబడింది

క్రైమ్ బ్రాంచి సబ్‌ఇన్స్‌పెక్టరు ప్రసాద్ గారు 5వ తేదీ ఏబిఎం గరల్స్ హైస్కూలు వద్ద వుండు వెంకటేశ్వర లాడ్జి మీద దాడిచేసి అచ్చట బస చేసి వున్న కడప జిల్లా పోరుమామిళ్ల వాస్తవ్యుడు తమ్మిశెట్టి పుల్లయ్య వద్ద ఐదు మణుగుల గంజాయిని పట్టుపరచుకొన్నట్లు తెలుస్తున్నది. ఈ గంజాయి విలువ షుమారు ఐదు వేల రూపాయలుండట. పుల్లయ్య త్రాగి వుండినాడట. గంజాయి కేసు ఇంకా దర్యాప్తులో వున్నదిగానీ, త్రాగినందుకు మాత్రం సబ్ మేజిస్ట్రేటు పుల్లయ్యకు 15రోజుల శిక్ష వడ్డించారట.

యావజ్జీవ జైలుశిక్ష

భార్యను హత్యజేసిన నేరానికి అల్లీపురం వాస్తవ్యుడు వేమనబోయిన వీరయ్యకు యావజ్జీవశిక్ష విధిస్తూ, నెల్లూరు సెషన్సు జడ్జి శ్రీ వై.సత్యనారాయణగారు గత 21వ తేదీ తీర్పుజెప్పారు.

వీరయ్య తన భార్య శీలాన్ని శంకించి 30-1-58 తేదీ రాత్రి టూరింగు టాకీసులో సినిమా చూస్తుండిన శేషమ్మను వూరి వెలుపలకు తీసుకొని పోయి, కత్తితో పొడిచి హత్య జేశాడనే వార్త పాఠకులకు తెలిసినదే.

అవినీతిని రూపు మాపాలి! ఇడి ఉద్యోగులను రాధాకృష్ణన్ నెల్లూరీయుడే!

మరిచారు!

అవినీతి విశృంఖలత వల్లే మన దేశం ప్రపంచ పటంలో అన్ని రంగాల్లో అడుగునపడి వుంది. అన్ని ప్రభుత్వ శాఖల్లో లంచం నేడు బలంగా వ్యవస్థీకృతమైపోయింది. బడుగులు, బలహీనులు పేదల సంక్షేమార్థం ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రకటించినా చిల్లికుండలో నీళ్లు నిలవని చందాన లబ్దిదారులకు పథక ఫలాలు ఆశించిన రీతిలో అందక పోవడం మన దేశ అధోగతికి మూలం. వున్నతస్థానాల్లో వున్న పాలక ప్రభువులు, వున్నతాధికారులు ముందు నీతిగా వుంటే దేశం బాగుపడుతుంది.

పి.వి.ప్రభాకరరావు నెల్లూరు

చిరంజీవి రాణించగలరా?

అందరూ అనుకొన్నట్లుగానే చిరంజీవి రాజకీయ ఆరంగేట్రం సభకు అంచనాలకు మించి జనసమీకరణ జరిగింది. ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేయాలనుకొనేవారు కోట్లాదిరూపాయలు ఖర్చుపెట్టి రైళ్లు, బస్సులు, లారీలు, కార్లలో తిరుపతి సభకు జనాన్ని తీసుకెళ్లారు. సభలో ఎక్కువ శాతం మంది యువకులే. మహిళలు లేని లోటు కొట్టొచ్చినట్లు కనపడింది. కాపు కులస్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. చిరంజీవి తానొక్కడినేనన్నట్లు సభా వేదిక మీద నిలబడడం, మాట్లాడడం చాలా మందికి నచ్చలేదు. ఆయన ఉపన్యాసం జనాన్ని ఆకట్టుకోలేదు. పార్టీ సిద్ధాంతాలు ఒక దాని తర్వాత ఒకటి చెప్పడం కాగితంమీదొచ్చుగానీ, సహజ ధోరణిలో డైలాగుల కాగితం మాదిరి చదివేయడం బాగోలేదు. చిరంజీవి రాజకీయ నాయకుడిగా మారడం కష్టపడక తప్పదు.

ఆర్.రాంబాబు నెల్లూరు

జనవాణి

ఇంజనీరింగ్ చదువు సులభం!

ప్రస్తుత కాలంలో ఇంజనీరింగ్ చదివిన వారికి ఉపాధి అవకాశాలు కోకొల్లలు. చాలా మంది లక్షలాది రూపాయలు చెల్లించి కాలేజీల్లో చదవనే ఆసక్తి చూపుతున్నారు. కాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా సంస్థలో ప్రయివేటుగా ఇంజనీరింగ్‌ను చదవచ్చు. ఈ సంస్థ నిర్వహించే పరీక్షల్లో పాసైతే బి.ఇ డిగ్రీతో సమానం. ఈ సంస్థ బ్రిటీష్ వారి కాలంలో చక్రవర్తి గారి ఫర్మానాతో స్థాపించబడింది. ఇంటర్ పాసై వుండి ఏదైనా ఫ్యాక్టరీలు, గనులు, నిర్మాణ సంస్థల్లో పనిచేసే వారు వుద్యోగం చేస్తూ ఐదేళ్లలో ఈ ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేయవచ్చు.

టి.కె.రెడ్డి నెల్లూరు

ఇడి ఉద్యోగులను మరిచారు!

గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్న పోస్టల్ ఇడి వుద్యోగులకు పే కమిటీ సిఫార్సులు వెంటనే విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వ వుద్యోగులకు ఆరవ వేతన కమిటి సిఫార్సులు ఆమోదం పొంది ఈ నెల నుండి కొత్త జీతాలు అమలులోకి వచ్చాయి. అయినా తపాలా శాఖలో పని చేస్తున్న ఇడి వుద్యోగులకు పే కమీషన్ సిఫార్సులు ఇంకా ఇవ్వక పోవడం వీరిని చిన్న చూపు చూడడమే. పే కమీషన్ ఉత్తర్వుతో పాటు ఇడి వుద్యోగులకు పెన్షన్, మెడికల్ బిల్లులు, మెటర్నిటి సెలవుల సిఫార్సులను వెంటనే ఆమోదించ మనవి.

సి.సుబ్బరామయ్య మనుబోలు

రాధాకృష్ణన్ నెల్లూరీయుడే!

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ నెల్లూరీయుడు కావడం మన అదృష్టంగా చెప్పుకోవచ్చు. ఆయన తండ్రి జిల్లాలోని రెవిన్యూశాఖలో వివిధ హోదాల్లో పనిచేసి చివరన తిరుత్తణి తహశీల్దార్‌గా పదవి విరమణ చేశారు. రాధాకృష్ణన్ స్వగ్రామం సర్వేపల్లి. ఈ ఇంటి పేరు గల వారు ఇప్పటికీ నెల్లూరులో వందలమంది వున్నారు. వీరు కూడా చాలా గొప్ప స్థానాల్లో వున్నారు. నెల్లూరులో రాధాకృష్ణన్ పేరిట ఒక్క ఎస్ఆర్‌కె హైస్కూల్ మాత్రమే కృష్ణమూర్తి నడుపుతున్నారు. ఇంతకు మించిన స్మృతి చిహ్నం ఏదీలేదు. తిరుత్తణిలో రాధాకృష్ణన్ పేరిట ఒక వీధి, కళ్యాణ మండపం వుంది. ఆయన భావితరాలకు గుర్తుండే విధంగా నెల్లూరులోనూ రాధాకృష్ణన్ విగ్రహం పెట్టేందుకు సర్వేపల్లి కుటుంబీకులు చొరవ చూపితే బాగుంటుంది.

టి.వి.నారాయణ నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

రంగడి గుడిలో పాడైన ప్రసాదాలు!

నెల్లూరీయుల ఆరాధ్యదైవం తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో చెడిపోయిన ప్రసాదాలు అమ్ముతున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు. రంగడిని దర్శించుకుని వచ్చాక గుడిలోనే వున్న కౌంటర్‌లో కొన్న పులిహోర, లడ్డూలు ఇళ్లకు వెళ్లి చూసుకొంటే చెడిపోయి వుంటున్నాయట. దేవస్థానం ఛైర్మన్‌కు ప్రసాదం తినే అలవాటు లేదనుకొంటాం. ఇటీ అయినా మంచి చెడ్డలు చూడక్కర లేదా? ప్రసాదంపై చిన్న చూపు తగదు. రంగడి పరువు ప్రతిష్టలు ప్రసాదంతో ముడిపడి వుంటాయి.

చింతా వాళ్లావిడ... తిడుతోందట!

తిరుపతి ఎమ్పీ డాక్టర్ చింతా మోహన్ అప్పుడప్పుడు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని దళిత వాడలకు విచ్చేసి అక్కడి జనాన్ని పరామర్శిస్తుంటారు. 9వ తేదీ డక్కిలి మండలంలో పర్యటించిన ఆయన్ను మహిళలు పెరిగిన బియ్యం, పప్పు, ఉప్పు, నూనెల ధరలపై నిలదీశారు. వెంటనే మోహన్ మాట మారుస్తూ ఈ విషయంలో మా ఆవిడ కోపంగా వుంది. నన్ను తిడుతుందనే సరికి అక్కడి మహిళలు ఐసైపోయారు. ధరలు తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అంతిమంగా చెప్పి 'చింతా' జనం చెవుల్లో పువ్వులు పెట్టారు.

దెబ్బతిన్న రోడ్లు వేయించండి!

నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనార్థం అప్పుడప్పుడు కొన్ని ప్రకటనలు చేస్తుంటారు. అటువంటిదే నెల్లూరులో రింగ్ రోడ్ వేస్తున్నారని 9వ తేదీ ఆయన చేసిన ప్రకటన. దీనికోసం ఒక ప్లాను, 500 కోట్లు ఖర్చవుతాయని ప్రతిపాదనను ఆర్అండ్‌బి అధికారులతో తయారు చేయించి ప్రదర్శించారు. నెల్లూరు నగరంలో సందుగొందుల్లో రోడ్లు ధ్వంసమయ్యి జనం ఇబ్బంది పడుతున్నారు. మెయిన్ రోడ్డు పరిస్థితీ అంతే. డ్రైనేజీలు దుస్థితిలో వున్నాయి. ముందు వీటిని చక్కబెట్టి ఆతర్వాత రింగ్ రోడ్డు సంగతి చూస్తే బాగుంటుందని మా సలహా.

పంచమ వర్ధంతి



శ్రీమతి ఖాసిం బీబీ
W/o లేట్ మహబూబ్ సాహెబ్
మరణం :14.9.2003

అమ్మా నీవు మాకు దూరమై
అప్పుడే ఐదేళ్లయ్యాయి
ఎన్నేళ్ళు గడిచినా
ఎద కెరటాల నీ జ్ఞాపకాలు
నీ త్యాగాలతో గుబాళిస్తున్నాయి
నీ ప్రేమ, ఆప్యాయతలు
ఈ జన్మలో మరవలేనమ్మా

... అల్లూరు రహీం (కుమారుడు)
గౌసున్నీసా బేగం (కోడలు)
ఆషిక్ (మనుమడు)

దొంగతనాలు చేస్తున్న హోంగార్డులు!

యధా రాజా... తధా ప్రజ అన్నట్లు నెల్లూరు పోలీసులను చూసి హోమ్‌గార్డులు చెడిపోయారు. ఇటీవల కొత్తూరు సమీపంలో స్కూటర్‌పై వెళ్తున్న ఓ జంటను ఆపి బంగారు నగలు దోచుకెళ్లారు. ఈవిషయమై నెల్లూరు రూరల్ పోలీసులకు ఈ జంట ఫిర్యాదు చేయగా హోమ్‌గార్డులను అదుపులోనికి తీసుకొని విచారించగా తాముచేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ హోమ్‌గార్డుల్లో ఒకరు కానిస్టేబుల్ కొడుకు కావడంతో వీరిపై కేసు నమోదు చేయకుండా వదిలేసినట్లు తెలిసింది. మన వాళ్లకో న్యాయం... పరులకో న్యాయమంటే ఇదే కాబోలు.

తిప్ప స్టేషన్ నుంచి నేరస్తుల పరార్!

మోటారు సైకిళ్ల దొంగతనాల్లో ఆరితేరిన ముఠా సభ్యులు ఏడు మంది కప్పరాళ్లతిప్ప పోలీస్‌స్టేషన్ నుంచి 8వ తేదీ తప్పించుకొన్నారు. నెల్లూరుకు చెందిన ఈ దొంగల ముఠా నుంచి కప్పరాళ్లతిప్ప పోలీసులు 13 మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం స్టేషన్‌లో పెట్టి వుంచారు. కాలకృత్యాలు తీర్చుకోవడానికని చెప్పి వెళ్లి స్టేషన్‌లోని మరుగుదొడ్డి కిటికీలోనుంచి పారిపోయినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే వీరిని పోలీస్‌స్టేషన్‌లో గాక ఎదురుగా వుండే భవనంలో పెట్టారని, కాపలా లేకపోవడంతో ఈ భవనం కిటికీలకు వుండే సిమెంటు పెచ్చులు తొలగించుకొని వెళ్లారని తెలిసింది. తిప్ప స్టేషన్‌లో దొంగల పట్ల ఇంత ఉదాసీన వైఖరి తగునా?

సిఎంఆర్‌లో పట్టుబడ్డ చీరల దొంగలు

షోరూంలలోని ఖరీదైన చీరలను బేరం చేస్తూ దొంగిలించడంలో స్టూవర్టుపురం, చిలకలూరిపేట, కప్పరాళ్ల తిప్పలకు చెందిన మహిళా దొంగలు నేర్పరులు. నెల్లూరు సిఎంఆర్ ఫ్యామిలీ షాపింగ్ మాల్‌లో ఈవిధంగా చీరల దొంగతనానికి పాల్పడను ప్రయత్నించిన చిలకలూరిపేటకు చెందిన వసంత, జామకాయల పద్మ దొంత సుధలను 8వ తేదీ షాపింగ్ మాల్ సిబ్బంది పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు.

రియాజ్ బిర్యానీ హోటల్‌పై దాడి

వేళాపాళా లేకుండా తెల్లహద్దు బిర్యానీ అమ్మే నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లోని రియాజ్ బిర్యాని హోటల్‌పై 8వ తేదీ మందుబాబులు దాడిచేసి హోటల్ ముందున్న అద్దాలు ధ్వంసం చేశారు.

నెల్లూరు పోలీసులు, వారి బాసులు తేరగా బిర్యానీ తినమరిగి రియాజ్ హోటల్‌ను ఎల్లవేళలా వుండేట్లు చూస్తారు. మందుబాబులకు వేళ కాని వేళలో బిర్యాని పెట్టను హోటల్ సిబ్బంది నిరాకరించడంతో వారు ఈ దాడి చేసినట్లున్నారు.

దేవుళ్లను దర్శించిన డిఐజి

గుంటూరు రేంజ్ డిఐజి జయరామిరెడ్డి 9వ తేదీ నెల్లూరు వచ్చారు. రాజరాజేశ్వరమ్మతోపాటు జొన్నవాడ కామాక్షమ్మను ఆయన దర్శించారు. పనిలోపనిగా పోలీసు కార్యాలయానికి వెళ్లి వివిధ సెక్షన్లను సందర్శించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

హత్యచేసి రైలుపట్టాలపై వేశారు?

నెల్లూరు - వెంకటాచలం మధ్యలో రైల్వేట్రాక్‌పై ఓ వ్యక్తి శవాన్ని 8వ తేదీ రైల్వేపోలీసులు గుర్తించారు. ఈ వ్యక్తి శవంపై కత్తితో నరికిన గాయాలున్నాయి. చంపి రైల్వేట్రాక్‌పై వేసినట్లు రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ వ్యక్తి ఎవరైంది తెలియరాలేదు.

రాష్ట్రంలో ఏ పార్టీకి మెజార్టీ రాదు!

వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీకి మెజార్టీ రాదని బిజెపి జాతీయనేత ఎమ్.వెంకయ్యనాయుడు జోస్యం చెప్పారు. 9వ తేదీ డిఆర్ ఉత్తమ హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం గందరగోళంగా మారింది. ఎవరి ప్రభంజనం లేదు. చిరంజీవి పార్టీకి గ్లామర్ వుందిగానీ రాజకీయ గ్రామర్ లేదు. టిడిపికి ఆత్మవిశ్వాసం లేదు. అందుకే తారలను ఆ పార్టీ రంగంలోకి దించుతుంది. గతంలో సిపిఎం, సిపిఐ, మజ్లిస్, టిఆర్ఎస్, మావోయిస్టులతో పొత్తు పెట్టుకొన్న కాంగ్రెస్ ప్రస్తుతం ఒంటరిగా బరిలో మిగిలింది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తుంది. రాష్ట్రంలో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

సోమిరెడ్డి విందు

తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇంటికి 9వ తేదీ మధ్యాహ్నం బిజెపి జాతీయ నేత వెంకయ్యనాయుడు విందుకు వెళ్లారు. ఈ విందు మర్యాద కోసమేనని సోమిరెడ్డి ప్రకటించారు.

నెల్లూరు యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభం!

నెల్లూరులో కొత్తగా నెలకొల్పిన విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఎంబిఏ, ఎంసిఏ అడ్మిషన్లు 8వ తేదీ జరిగాయి. ఐసెట్ ఎంట్రన్స్ వ్రాసి కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులకు కొత్త యూనివర్సిటీలో ప్రవేశార్హత కల్పించారు. ఈ కౌన్సిలింగ్‌కు వైస్ ఛాన్సలర్ విశ్వేశ్వరరావు స్వయంగా హాజరై విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలించడం విశేషం.

యూనివర్సిటీ వివరాలను ప్రపంచ వ్యాప్తంగా వుండే నెల్లూరీయులకు అందుబాటులో వుండాలన్న వుద్దేశ్యంతో వెబ్‌సైట్‌ను వైస్ ఛాన్సలర్ ప్రారంభించారు.

బీహార్ వరదబాధితులకు ఎంజి బ్రదర్స్ విరాళం

బీహార్ వరద బాధితులకు నెల్లూరులోని ఎంజిబ్రదర్స్ అధినేత గంగాధర్ మూడు లక్షల రూపాయలు విరాళాన్ని జిల్లా కలెక్టర్ రాంగోపాల్‌కు 9వ తేదీ అందించారు. ఈ స్ఫూర్తితో జిల్లా యంత్రాంగం స్వచ్ఛంద సంస్థలతో కలిసి 10వ తేదీ నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి వరద బాధితుల కోసం విరాళాలు సేకరించింది.

ప్రజారాజ్యంలో చేరిన తాళ్లూరి బలరామయ్య

దగదర్తిలో ప్రముఖ రాజకీయ కుటుంబీకుడు, ఇక్రిసాట్‌లో శాస్త్రవేత్తగా రాజీనామాచేసి కాంట్రాక్టర్‌గా రాణించిన తాళ్లూరి బలరామయ్య నాయుడు ప్రజారాజ్యం పార్టీలో చేరారు. బలరామయ్య నాయుడు తండ్రి పెద వెంకపనాయుడు 40ఏళ్లపాటు దగదర్తి గ్రామానికి సర్పంచ్‌గా పనిచేశారు. ఇంతకు మునుపు రాజకీయాలంటే ఆసక్తి వుండేది కాదని చిరంజీవి ప్రేమే



మార్గం, సేవే లక్ష్యంగా... ప్రజారాజ్యం పార్టీ స్థాపించడంతో ఆకర్షితుడనయ్యానన్నారు. కావలి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు అన్నివర్గాలను కలుపుకపోయి పని చేస్తానన్నారు.

వైజయంతీ ప్యారడైజ్!

నెల్లూరు నగరంలో ఎలక్ట్రానిక్ గృహోపకరణాల అమ్మకంలో ప్రజల నమ్మకాన్ని చూరగొన్న వైజయంతీ ఎలక్ట్రానిక్స్ నెల్లూరులో ముత్తుకూరు బస్టాండ్ వద్ద శ్రీవైజయంతీ ప్యారడైజ్ కొత్త షోరూమ్‌ను 13వ తేదీ నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ప్రారంభిస్తారు. జడ్పీఛైర్మన్ కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎల్.జి.ఇ.ఐ.ఎల్ ఆర్ఎం పి.కె.దాస్, ఎస్పీ మల్లారెడ్డి, విజయవాడ కార్పొరేషన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఫారూద్ అహ్మద్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తారు. నెల్లూరీయులను ఈ కార్యక్రమానికి తరలిరమ్మంటున్నారు నిర్వాహకులు.

అమ్మ ఫర్నిచర్స్
"A House of Life style furnitures"

20వ డివిజన్ ఉపఎన్నిక

20వ డివిజన్ కార్పొరేటర్ పోలుబోయిన సుధాకర్ మరణంతో ఖాళీ అయిన సీటును భర్తీ చేసేందుకు ఈ నెల 29వ తేదీ ఉపఎన్నిక నిర్వహిస్తున్నారు. ఎన్నికల అధికారిగా నెల్లూరులో ఎమ్మార్వోగా పనిచేసిన ధర్మయ్యను నియమించారు. నామినేషన్ల దాఖలుకు 11వ తేదీ ఆఖరు. కాంగ్రెస్ పార్టీ తరపున డాక్టర్ పోలుబోయిన అనిల్, తెలుగుదేశం తరపున గతంలో ఇక్కడ ఓడిన బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్, మన పార్టీ తరపున సురేంద్రబాబు పోటీ పడుతున్నారు. పూర్తి వివరాలు వచ్చేవారం చర్చిద్దాం.

సమ్మెతో పరిపాలన బంద్

పంచాయితీరాజ్ సిబ్బంది తమ సమస్యల సాధనకోసం ఈనెల 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో పాల్గొంటున్నారు. తొలుత ఆగస్టు 5వ తేదీ సమ్మెకు దిగితే రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చించి నెల రోజులలోగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోవడంతో ఈ నెల 5వ తేదీ నుంచి ఉద్యోగులు మళ్లీ సమ్మెకు దిగారు. దీనితో మండల ప్రజాపరిషత్ కార్యాలయాలన్నిటికి తాళాలు పడ్డాయి.

కొండారెడ్డి ఆస్పత్రికి ప్రభుత్వ గుర్తింపు!

నెల్లూరులో చేయి తిరిగిన దంత వైద్యుడు డాక్టర్ కొండారెడ్డి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలను రాష్ట్ర ప్రభుత్వం రెఫరల్ ఆస్పత్రిగా గుర్తించింది. ఇక్కడ వైద్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు పెట్టే ఖర్చును తిరిగి పొందవచ్చు. ఈ సేవలను ఉద్యోగులు వినియోగించుకోమని డాక్టర్ కొండారెడ్డి కోరుతున్నారు.

మరణాలు

నెల్లూరు నగర బిజెపి నాయకుడు కూరపాటి రఘునాధరాజా తల్లి బుజ్జమ్మ(73), 8వ తేదీ మరణించారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. ఇద్దరు కుమారులు.

***

నెల్లూరు రామలింగాపురంవాసి ఇరిగేషన్ శాఖలో రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పార్లపల్లి రాజగోపాలయ్య సతీమణి అన్నపూర్ణమ్మ (71), 11తేది చెన్నైలో మరణించారు. ఆమెకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు.

ఆత్మీయులను కోల్పోయిన పై రెండు కుటుంబాల వారికి మా సానుభూతి.

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్, ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

జిల్లాలో పుంజుకొంటున్న ప్రజారాజ్యం!

జిల్లాకు సంబంధించి పార్టీ విలువ, ప్రతిష్ఠ, పలుకుబడి పెంచే నాయక శ్రేణిని పార్టీలోకి రప్పించడంలో రాఘవేంద్రరెడ్డి చాపక్రింద నీరు వలె పని చేస్తున్నాడు.

నెల్లూరు జిల్లాలో ప్రజారాజ్యం మెల్లమెల్లగా పుంజుకొంటున్నది. కొద్ది కొద్దిగా వ్యవస్థీకృతం అవుతున్నది. ఏ కారణం వల్లనో తెలియదు కానీ, చిరంజీవి పార్టీ పెడుతున్న వార్తలు ఆరేడు నెలలుగా వస్తున్నా, తతిమా జిల్లాల వలె నెల్లూరు రాజకీయ వాదులందరూ దానిపై పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు రెండింటి నుంచీ కీలక నేతలెవరూ గోడ దూకడానికి ఇష్టపడలేదు. పత్రికలు ఉబుసుపోక తమకు తోచిన పేర్లు వ్రాయడం, అవన్నీ అభూత కల్పనలని వారు ఖండించడం మాత్రమే నడుస్తుండింది ఇంతకాలం.



ప్రజారాజ్యంలో చేరిన సందర్భంగా చిరంజీవితో మేయర్ పులిమి శైలజ. ప్రక్కన ఎమ్మెల్సీ రాఘవేంద్రరెడ్డి వున్నారు.

అయితే శాసనమండలి సభ్యుడు, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామిరెడ్డి తనయుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి చిరు తీర్థం సేవించినప్పటి నుంచి పరిస్థితి మారి పోయింది. వయస్సులో, రాజకీయానుభవంలో చిన్నవాడే అయినా, పార్టీ నిర్మాణంలో ఆ లోపం కనపడకుండా మెళకువగా వ్యవహరిస్తున్నాడు. గత నెల 26తేది తిరుపతి సభకు జన సమీకరణలో రాఘవ చూపిన సమర్థత ఆ పార్టీ పెద్దల మెప్పుకు పాత్రమైంది. దానితో ఒక్కసారిగా రాష్ట్రస్థాయిలో పార్టీ ముఖ్యుడిగా ముద్రపడి పోయాడు.

జిల్లాకు సంబంధించి పార్టీ విలువ, ప్రతిష్ఠ, పలుకుబడి పెంచే నాయక శ్రేణిని పార్టీలోకి రప్పించడంలో కూడా రాఘవ చావ క్రింద నీరు వలె పని చేస్తున్నాడు. చాలా చేపలకే గాలం వేసి వున్నాడు. ఇటు కాంగ్రెస్, అటు తెలుగుదేశం పార్టీలను కలిబెడుతున్నాడు.

రాఘవ కష్టం ఫలించిందో లేక చిరంజీవి పట్ల ఆకర్షణ పెరిగిందో తెలియదు కానీ, చేపల కోసం గాలం వేస్తే తిమింగళాలు తగులుతున్నాయి ఆ పార్టీకి. నెల్లూరు మేయర్ శ్రీమతి పులిమి శైలజ 10తేది సాయంత్రం ప్రజారాజ్యం పార్టీలో చేరారు. చిరంజీవి స్వయంగా ఆమెను ఆహ్వానించడమే కాదు, రాష్ట్రస్థాయి నేతలకు ఇచ్చే ప్రాధాన్యతతో పరిచయం చేసి, వేదిక మీద మాట్లాడే అవకాశం కూడా ఇచ్చారు. టివి ఛానళ్లు ఈ చేరికకు విశేష ప్రాధాన్యత ఇచ్చి ప్రసారం చేశాయి.

మేయర్ పార్టీ మార్పిడి, కాంగ్రెస్ స్వయంకృతాపరాధం. ఆమె కాంగ్రెస్ వదలి పెట్టి వెళ్లింది అనడం కంటే, బలవంతంగా బయటకు నెట్టారనడం నిజం. ఆమె చేసిన తప్పు, తన ప్రియ నేస్తం భానుశ్రీకి పదవీ యోగం కల్పించాలని ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి చేసే చవకబారు ప్రయత్నాలకు అంగీకరించక పోవడం. ఆమె మేయర్‌గా ఎన్నికైన నాటి నుంచి ఎన్ని రకాల వేధింపులకు గురిచేశారో నెల్లూరు ప్రజలందరికీ తెలుసు. ఎందు కోసం చేశారో కూడా తెలుసు. ఒక్క అధికారినీ ఆమె ఛాంబర్‌కు వెళ్లకుండా నిరోధించి, అటెండర్లను కూడా రాకుండా బెదరించి, ఆమె చెప్తే ఒక్క పనీ చేయడానికి లేదని అధికారులను కట్టడి చేసి, కార్పొరేషన్ సమావేశాలలో కాంగ్రెస్ సభ్యుల చేతనే ఆమెపై దాడులు చేయించి, పది మందిలో అవమానకరంగా మాట్లాడి, హేళన చేసి ఈ మూడు సంవత్సరాలుగా ప్రత్యక్ష నరకం చూపించాడు ఆనం వివేకానందరెడ్డి. ఆ ఒత్తిడి తట్టుకోలేక ఆమెంతట ఆమె రాజీనామా చేస్తే, ఆ స్థానంలో భానుశ్రీని ప్రతిష్ఠించి, తన మురిపెం తీర్చుకోవాలన్నది ఆయన కోరిక. అది వీలు కాకపోయే సరికి ముఖ్యమంత్రి ప్రాధేయపడి మేయర్‌ను పదవి నుంచి తొలగించడానికి ప్రభుత్వం చేత షోకాజ్ నోటీసు జారీ చేయించాడు. దానిపై ఆమె హైకోర్టుకు వెళ్లి, న్యాయ పోరాటం చేయబట్టి సరిపోయింది కాని, లేకపోతే ఈ పాటికి ఆమెను ఇంటికి పంపి భానుశ్రీని మేయర్‌గా ఎంపిక చేసి వుండేవారు.

ఒక ఎమ్మెల్యే, ఒక మహిళ పట్ల ఇంత క్రూరంగా, అనాగరికంగా ప్రవర్తిస్తుంటే, కాంగ్రెస్ పార్టీలోని ఒక్క నాయకుడు కూడా అదేమని అడగలేదు. కనీసపాటి సానుభూతి చూపలేదు. వివేకానందరెడ్డి అసభ్య, అనాగరిక పోకడ వల్ల జనం కాంగ్రెస్ పార్టీని చీదరించుకొంటున్నారని, దానివల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అర్థమౌతున్నా వులుకు పలుకు లేకుండా వుండి పోయారు. ఆనం సోదరులకు ముఖ్య

తరువ 14వ పేజీలో

వైవి రామిరెడ్డి నాటకం!

రామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డికి శిష్యుడైతే వివేకానందరెడ్డికి గూఢచారి.

జిల్లా ప్రణాళికా మండలి సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి శిష్య పరమాణువు వై.వి. రామిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. జిల్లా ప్రణాళికా మండలి నామకార్థపు కమిటీ. దాని సభ్యులకు పని పాటా వుండదు. నెల్లూరు టౌన్ నుంచి ఈ కమిటీలో వై.వి.రామిరెడ్డితో పాటు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ప్రియ నేస్తం భానుశ్రీ, సోదరుడు ఆనం జయకుమార్‌రెడ్డి వున్నారు. కానీ నెల్లూరులో ఏ కార్యక్రమం జరిగినా వీరిద్దరి పేర్లు శిలాఫలకాల మీద కనిపిస్తాయి. నిజానికి కార్పొరేషన్ పరిధిలో ఏ అధికారిక కార్యక్రమం జరిగినా మేయర్, స్థానిక శాసనసభ్యులు, ఎమ్మెల్సీ పేరు వుండాలే తప్ప, ప్రణాళికా మండలి సభ్యుల పేర్లు వ్రాయకూడదు. కానీ వివేకానందరెడ్డి ఆటవిక రాజ్యం కాబట్టి, కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి,



ఎమ్మెల్సీ ఆదాల ప్రభాకరరెడ్డి, మేయర్ పులిమి శైలజల పేర్లు ఎగనామం పెట్టి, భానుశ్రీ పేరు మాత్రం వ్రాయిస్తుంటాడు. ఇది అన్యాయం అని మేయర్ పులిమి శైలజ అరిచి, అరిచి, అలసిపోయి, మానుకొన్నది. అయితే వైవి. రామిరెడ్డి మాత్రం ఓర్చుకోలేకపోయాడు. భానుశ్రీ, తాను ఒకే కమిటీలో సభ్యులైనప్పుడు ఆమె పేరు వ్రాసి తన పేరు ఎగ్గొట్టడం అన్యాయమని, దానికి నిరసనగా తాను ఆ పదవికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించాడు.

రామిరెడ్డి, ప్రభాకరరెడ్డికి శిష్య పరమాణువు అయితే, వివేకానందరెడ్డికి గూఢచారి. ఆంజనేయుడు, రాముడి మీద అలిగినట్లుంది ఈ ప్రహసనం. అయితే పక్కరోజు సాయంత్రానికి ఆదాల ప్రభాకరరెడ్డి అలక తీర్చాడట; రాజీనామా ఉపసంహరించాడు. ఎందుకోసం, ఎవరు నడిపినట్లు ఈ నాటకం?

క్లిక్... క్లిక్... క్లిక్...



నెల్లూరు నగరం సడిబొడ్డులోని శిఖరంవారివీధిలో 8వతేది నాగుపాము కలియ తిరిగింది. ఆ వీధిలోని రాజ దాన్ని ఇలా పట్టాడు.



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన చిగురువాడ పద్మనాభం ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకొంటున్న దృశ్యం.



నెల్లూరు సంతపేటవాసి శీతాళం సుబ్బారావు ఏకైక కుమారుడు సుకుమార్. కళ్యాణిల వివాహం ఆగస్టు 21తేది పాండురంగ అన్నదాన సమాజంలో ఘనంగా జరిగింది.



బుర్లా నాగార్జునరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ట్రంకురోడ్డులో అన్నదానం చేస్తున్న బుర్లా గోపాలరెడ్డి. ప్రక్కన డాక్టర్ శ్రీధర్, సింహపురి బాబు, ఎల్లసిరి గోపాలరెడ్డి, కోటేశ్వరరెడ్డి వున్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీకి బాలారిష్టాలు!

పేదలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ప్రస్తుతం పేదలకు దక్కకుండా పోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే దానికి వాస్తవ పరిస్థితులకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్నా వైద్య సేవలు మాత్రం అంతంత మాత్రంగానే అందుతున్నాయి. ప్రభుత్వ ఉదాసీనత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆరోగ్యశ్రీ పథకం అమలులో అనేక లోపాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం మాత్రం తెలుపురంగు రేషన్‌కార్డు వున్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డులను అందజేసి చేతులు దులుపుకొంది.

ఆరోగ్యశ్రీ కార్డు తీసుకెళ్లితే కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యసేవలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా అన్ని శస్త్రచికిత్సలు చేస్తారనే అభిప్రాయం ప్రభుత్వం కలిగించింది. ఆరోగ్యశ్రీ కార్డుతో పాటు ఆసుపత్రుల వివరాలు ఎటువంటి వ్యాధులకు చికిత్సలు చేస్తారన్న సమాచారంతో కూడిన మరో కరపత్రం కూడా పంపిణీ చేశారు అధికారులు. అయితే కరపత్రంలో కొన్ని వ్యాధుల పేర్లు మాత్రం నమోదు చేయడంతో ప్రజలు గందరగోళానికి గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నెల్లూరు నగరంలో నారాయణ, బొల్లినేని, విజయ, జయభారత్, జిల్లా ప్రభుత్వ వైద్యశాల, రవి చిన్నపిల్లల ఆసుపత్రి, శ్రీదుర్గా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పథకం ద్వార వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ గుర్తింపు పొందాయి.

వ్యాధి నయంకోసం ఆసువత్రుల్లో చేరిన రోగికి ఆరోగ్యశ్రీ వర్తిస్తుందో లేదో అన్న విషయం కూడా సంబంధిత ఆసుపత్రి వైద్యులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ముందు ఆసుపత్రిలో చేరండి తర్వాత ఆరోగ్యశ్రీ ట్రస్టుకు ఆన్‌లైన్ ద్వారా శస్త్రచికిత్స గురించి వివరాలు పంపుతామంటున్నారు. ఒకవేళ ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి అనుమతి రాకపోతే అప్పటివరకు డాక్టర్ ఫీజు, రూము అద్దెలను రోగి బంధువులు చెల్లించాల్సి వుంటుందని కూడా చెబుతున్నారు ఆసుపత్రి నిర్వాహకులు. ఆసుపత్రిలో చేరిన రోగికి ముందుగా వివిధ రకాల పరీక్షలు చేయాలని చెప్పి ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితిలో వైద్యపరీక్షలకు ఫీజులు చెల్లించక తప్పడం లేదని బాధితులు వాపోతున్నారు.

ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు గుర్తింపు పొందిన అన్ని ఆసుపత్రులలో ఆరోగ్య మిత్రాలను ప్రయివేటు ఏజెన్సీల ద్వారా ప్రభుత్వం నియమించుకొంది. ఈ ఆరోగ్యమిత్రాలు ఆసుపత్రిలో చేరిన రోగి వివరాలు, రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, శస్త్రచికిత్స తదితర సమాచారంతో కూడిన నివేదికను, శస్త్రచికిత్సకు ఎంత ఫీజు అవసరం అవుతుంది? శస్త్రచికిత్స చేసే డాక్టర్ పేరు, హోదా తదితర వివరాలతో కూడిన నివేదికను ఆన్‌లైన్ ద్వారా హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్టుకు పంపుతారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన నివేదికను పరిశీలించి ఆమోదించారా? లేదా అన్న వివరంతో 2,3 గంటలు లోగా ఆరోగ్యశ్రీ ట్రస్టు అధికారులు సంబంధిత ఆసుపత్రికి ఆన్‌లైన్ ద్వారా తిరిగి సమాధానం పంపాల్సి వుంటుంది.

అయితే ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి అనుమతి రావడానికి మూడు నుంచి అయిదు రోజులు వరకు సమయం వడుతుంది. అప్పటి వరకు రోగి ఆసుపత్రిలో నిరీక్షించక తప్పడం లేదు. కొన్ని ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ గురించి పూర్తి అవగాహన లేని వారిని ఆరోగ్య మిత్రలుగా నియమించడంతో రోగులు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు. రోగి వివరాలు సకాలంలో ఆన్‌లైన్ ద్వారా పంపే విధానం తెలియక పోవడం వల్ల పలు ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం అమలుకోసం ప్రభుత్వం జిల్లా ప్రత్యేకాధికారిగా రిటైర్డ్ డిఎం అండ్ హెచ్‌ఓ జి.సి. నారాయణను నియమించడం జరిగింది. ఈ అధికారి ఎక్కడ వుంటాడో, ఈయన విధులు ఏమిటో ఎవరికీ తెలియదు. ఇంతవరకు ఏ ఆసుపత్రిని కూడా ఈ అధికారి తనిఖీ చేసి వివరాలు సేకరించిన దాఖలాల్లేవు.

రోగుల పట్ల చిన్నచూపు

సాధారణంగా కార్పొరేట్ ఆసుపత్రులకు ఎవరైన రోగిని వైద్య చికిత్స నిమిత్తం తీసుకెళ్లితే వారిని వెంటనే ట్రైక్చర్‌పై పడుకోబెట్టి లోపలికి తీసుకెళ్తుంటారు సిబ్బంది. ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని వైద్యం కోసం వెళ్లిన రోగుల పట్ల, వారి బంధువుల పట్ల మాత్రం ఆసుపత్రి వైద్యులు దగ్గర నుంచి క్రింది స్థాయి సిబ్బంది వరకు చిన్న చూపు చూస్తుంటారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డు అందించడం వల్ల ఆసుపత్రులకు

కొరవ 14వ పేజీలో



ఆరోగ్య మిత్రలు నామ్‌కే వాస్తేనే..

> "పేదలపాలిట సంజీవనిగా చెప్పకోవాల్సిన ఈ పథకాన్ని నెల్లూరులోని కార్పొరేట్ ఆస్పత్రులు గబ్బు పట్టిస్తున్నాయి. ఆరోగ్యం బాగోలేక ఈ ఆస్పత్రులలో చేరిన వారి జేబులకు, ప్రభుత్వ ఖజానాకు ఒక పథకం ప్రకారం చిల్లులు పెడుతున్నారు."


నెల్లూరులోని కార్పొరేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కార్డుదారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డు.

4 రోజుల నుంచి నిరీక్షణ

మాది కావలి మండలంలోని బువ్వలగుంట గ్రామం. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య చికిత్సకోసం గత నాలుగు రోజుల క్రితం నారాయణ ఆసుపత్రిలో చేరాను. ఇంతవరకు ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి అనుమతి



రాలేదు. అనుమతి వస్తదో రాదో కూడా తెలియడం లేదు. అనుమతి రాకుంటే ఇప్పటివరకు ఆసుపత్రి ఫీజులు చెల్లించి ఇంటికి తిరిగి వెళ్లాల్సి వుంటుందని, తీకుంటే స్వంత ఖర్చులు భరించాల్సి వుంటుందని ఇక్కడి వైద్యులు చెప్పారు.

పి.రమణయ్య, బువ్వలగుంటపాళెం.

వైద్యం పర్వాలేదు!

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నారాయణ వైద్యశాలలో శస్త్రచికిత్స చేయించుకొన్నాను. మిగిలిన ఆసుపత్రుల కంటే ఇక్కడ కొంత మెరుగ్గా వుంది. శస్త్రచికిత్సకు సంబంధించి ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి ఎంత మొత్తం వస్తుందో నాకు తెలియదు. కొన్ని వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తించకపోవడం వల్ల కొంతమంది రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఇబ్బందులు కలుగకుండా చూడాలి.



పెద్దమాలకొండయ్య, ప్రకాశంజిల్లా.

చిరంజీవి పిలుపు - పెనుమార్పుకు మలుపు

ప్రజారాజ్యం



చిరంజీవి పిలుపు పట్ల ఆకర్షితులై

ప్రజారాజ్యం పార్టీలో చేరిన మా ప్రియతమ నేత

శ్రీ తాళ్ళూరి. బలరామయ్య MSC (Ag) గారు

ప్రేమే మార్గం... సేవే లక్ష్యంతో...

బడుగు, బలహీన వర్గాల

ప్రజలకు మరింత సేవ చేయాలని

ఆకాంక్షిస్తూ...

శ్రీ తాళ్ళూరి బలరామయ్య గారు

దగదర్తిమండలం, నెల్లూరుజిల్లా.

కావలి నియోజకవర్గ ప్రజారాజ్యం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

రెడ్‌క్రాస్‌లోనూ రాజకీయాలు

ప్రపంచవ్యాప్తంగా పేరొందిన సేవా సంస్థ అయిన రెడ్‌క్రాస్‌కు ఆత్మకూరులో రాజకీయ మలినం అంటింది. రెడ్‌క్రాస్ కమిటీలో రాజకీయాలు, స్పర్థలు ఏర్పడడమే దీనికి కారణం. ఆత్మకూరు డాక్టర్ల మధ్య వుండే రాజకీయాలు పరోక్షంగా రెడ్‌క్రాస్ కార్యకలాపాలపై పడుతున్నాయి. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేటపుడు ఈ రాజకీయకక్షలు వాటిపై ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ప్రజల కోసం చేస్తున్న సేవలు నిష్ప్రయోజనం అవుతున్నాయి. బ్రాంచి కార్యదర్శిగా వున్న మండల తహశీల్దార్ వ్యవహారశైలిపైనా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నియంతృత్వ పోకడల వల్ల కమిటీ భ్రష్టుపట్టిపోయింది. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఆత్మకూరు రెడ్‌క్రాస్‌ను చక్కదిద్దాలని జీవితకాలపు సభ్యులు కోరుకొంటున్నారు.

ఆత్మకూరు డాక్టర్లే కారకులు



బుర్లా నాగార్జునరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నెల్లూరు విశ్వభారతి అంధుల పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు పంచుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. ప్రక్కన కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, మందా బాబ్జి తదితరులు.

ఆత్మకూరు సిఐగారి భార్యలో చోరకళ!

నేరస్తులను, దొంగలను పట్టుకొనే పోలీసు అధికారి భార్యే దొంగగా మారి పక్కింట్లో దొంగతనానికి యత్నించిన వైనం ఆత్మకూరు పట్టణంలో సంచలనం రేపింది. పట్టణ సిఐ సీతారామయ్య జగన్నాధరావుపేటలో నివాసం వుంటున్నాడు. పక్క పోర్షన్‌లో సోమశిల నాలుగవ డివిజన్‌లో పనిచేసే ఇంజనీరు కుటుంబం బాడుగకు వుంటున్నది. కొద్ది రోజుల క్రిందట ఇంజనీరు ఇంటి బీరువా తాళం పోయింది. దీనిని పెద్దగా పట్టించుకోని వారు డూప్లికేట్ తాళాన్ని వుపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతవారం ఇంజనీరు భార్య తన కొడుకును పాఠశాలకు తీసుకొని వెళ్తూ పక్కింట్లో నివసించే సిఐ భార్యకు ఇళ్లు గమనిస్తుండమని చెప్పి వెళ్లింది. అయితే మధ్యలో పని పడి ఇంజనీరు భార్య వెనక్కు వచ్చేటప్పటికి సిఐ భార్య ఇంజనీరు ఇంట్లో చొరపడి చేతికి గ్లౌజ్ వేసుకొని కరడుకట్టిన నేరస్తుల తరహాలో ఇంట్లో వుండే నగలు, నగదును దోచుకొని బయటకు వస్తూ చిక్కిపోయింది. ఇరుగు పొరుగు వారు గుమికూడి నిలదీయడంతో తప్పయిపోయింది వదిలేయమని ప్రాధేయపడింది. ఈ సమయంలో అక్కడకు వచ్చిన సిఐ కుమారుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితులను బెదిరించాడు. దీంతో దిక్కుతోచని ఇంజనీరు కుటుంబం, సిఐ భార్య తమ ఇంట్లో చేసిన దొంగతనాన్ని గురించి డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇంత జరిగినా దొంగతనానికి ప్రయత్నించిన సిఐ భార్యపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సిఐ ఇల్లు మారారంటే. సిఐగారి భార్యా మజాకా?

దొంగతనం చేస్తూ పట్టుబడ్డా చర్యలు లేవు

రావేలిలో మేళ్లే పీట్టుబడ్డ బియ్యం!

కావలి కేంద్రంగా గత కొంత కాలంగా బియ్యం అక్రమ రవాణా అవుతున్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో 180 బస్తాల లోడుతో అక్రమంగా రవాణా అవుతున్న లారీని కావలి రెవిన్యూ అధికారులు పట్టుకొన్నారు. కావలి మండలం మద్దూరుపాడు

అక్రమ లారీల పని పట్టిన తహసీల్దార్

లోని ఒక రైస్‌మిల్ వద్దకు ఈ లారీ వస్తుండగా సమాచారం అందుకొన్న అధికారులు దాడిచేసి అక్రమ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. కొల్లమేత పేరుతో బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలుసుకొన్న తహశీల్దార్ సుబ్రహ్మణ్యం ఈ బస్తాలను స్వాధీనం చేసుకొన్నారు.

సీతారాంపురంలో అతిసార

సీతారామపురం మండలంలోని

తరువ 14వ పేజీలో



నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కార్పొరేటర్ కిన్నెర ప్రసాద్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వైటి. నాయుడు.



నెల్లూరు నగరంలో నిరుపయోగంగా వున్న వక్ఫ్ భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించాలని ఆ భూమిలో జెండాలు నాటుతున్న ఆవాజ్, సిపిఎం నాయకులు షుకూర్, కరీముల్లా తదితరులు.

కాన్పుకు నోచుకోని ప్రసూతి కేంద్రం!

మహిళలకు అందుబాటులో వుండేందుకు గూడూరు పట్టణంలోని మాయాబజారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రసూతి కేంద్రం ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా మారింది. ఈ ప్రసూతి భవనాన్ని మొదట జన్మభూమి నిధులతో కొంత భాగాన్ని నిర్మించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో భవన నిర్మాణం ఆగిపోయింది. పట్టణ ప్రజల అభ్యర్థన మేరకు ఎమ్మీ పనబాక లక్ష్మి రెండు లక్షలరూపాయల నిధులను సమకూర్చింది. దీనికి తోడు కె.రాంమోహన్‌రావు ఆర్థికసహాయం చేయడంతో భవన నిర్మాణం పూర్తి అయింది. రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రసూతి కేంద్రం ప్రారంభానికి నోచుకోకపోవడంతో అన్ని వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ప్రసూతి కేంద్ర పరిస్థితి. ప్రారంభానికి నోచుకోకపోయినా సిబ్బందికి మాత్రం కూర్చోపెట్టి జీతాలు చెల్లించాల్సి రావడం మునిసిపాలిటీకి ఆర్థికభారంగా మారింది. ప్రసూతి కేంద్రం ప్రారంభోత్సవానికి

తరువ 14వ పేజీలో

గూడూరు రాజకీయాలే కారణం

నీళ్లు లేక ఆగిన నిర్మాణాలు!

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నీళ్ల సమస్య ఆటంకంగా మారింది. వెంకటగిరి పట్టణంలో ఈ సమస్య ఉత్పన్నమైంది. మునిసిపల్ పరిధిలోని 9వ వార్డు క్రింద వచ్చే ఏకలవ్య నగర్‌లో గత నెల రోజులుగా నీటి సమస్య ఏర్పడింది. నీటి కోసం ఈ ప్రాంత ప్రజలు కటకటలాడుతున్నారు. ఈ ప్రభావం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపైనా పడింది. ఈ కాలనీలో నివసించే 20 కుటుంబాల వారు ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పొందారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన లబ్దిదారులు నీటి సరఫరా లేక పునాదులలోనే నిర్మాణాలు నిలిపివేయాల్సిన పరిస్థితి తలెత్తింది. త్రాగేందుకు గుక్కెడు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్న తాము ఇక ఇళ్లను ఎలా నిర్మించుకోగలమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెంకటగిరిలో ఇందిరమ్మకు కష్టాలు



సినీనటుడు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేస్తున్న ఆయన అభిమానులు.

దుస్థితిలో సంగం రోడ్డు!

మండల కేంద్రం అయిన సంగంలో ఆర్‌అండ్‌బి రోడ్డు దుస్థితిలో

తరువ 14వ పేజీలో



హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్న అపార్ట్‌మెంట్లు!

నెల్లూరు నగరంలో అపార్ట్ మెంట్ల నిర్మాణం గత రెండు మూడు నెలలుగా ఊపందుకొంది. భూమి కొను గోలు, నిర్మాణ ఖర్చులు పోను అనుభవస్తులైన బిల్డర్లకు సగానికి సగం మిగులుతుండడంతో చకచకా అపార్ట్ మెంట్లు లేచేస్తున్నాయి. మాగుంట లేఅవుట్‌లో ఎసిఎన్ ఆఫీసు చుట్టు ప్రక్కలే ఆరుచోట్ల అపార్ట్‌మెంట్లు కడుతున్నారు. ప్రక్కన ప్రక్కనే కడుతున్న ఈ అపార్ట్‌మెంట్లలో ప్లాట్ రేట్లు వేరుగా వుంటాయి. నెల్లూరులోనూ 1343 చ.అడుగుల త్రిబుల్ బెడ్‌రూమ్ అపార్ట్ మెంట్ ధర 28 లక్షలకు చేరుకొంది. 1003 అడుగుల అపార్ట్‌మెంట్ 22 లక్షలు ధర పలుకుతుంది. ఆదిత్య నగర్‌లోనూ ఏడెనిమిది చోట్ల అపార్ట్ మెంట్లు కడుతున్నారు. దోమలు మస్తుగా వున్న ఈ ప్రాంతంలోనూ త్రిబుల్ బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ 18 లక్షల రూపాయలట. మూలాపేటలోని చెరువుకు దగ్గరగా రెండు చోట్ల అపార్ట్‌మెంట్లు

జోరుగా హుషారుగా బిల్డర్లు

కడుతున్నారు. ఇక్కడా త్రిబుల్ బెడ్ రూమ్ ప్లాటు 18 లక్షలు. డబుల్ బెడ్ రూమ్ 16 లక్షలు ధర పలుకుతుంది. నిర్మాణంలో వున్న 20 అపార్ట్‌మెంట్‌లు విచిత్రంగా పాత తేదీల్లో కార్పొరేషన్ అనుమతి తీసుకొన్నట్లు రికార్డుల్లో వుంది. దీనివల్ల సరికొత్త నిబంధనలతో వీటిని కట్టడం లేదు. ఏ పత్రిక, టివిల్లో ప్రకటనలు అపార్ట్‌మెంట్ నిర్వాహకులు ఇవ్వకపోయినా ఇవి హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. కారణం కృష్ణ పట్నం భూముల పరిహారమేనని చెప్పొచ్చు. ఇక నుంచి కొత్తగా కట్టే అపార్ట్‌మెంట్‌లలో గ్రౌండ్‌ఫ్లోర్ పూర్తిగా కార్పొరేషన్‌కు అప్పగించాలి. అంటే కోటి రూపాయలకు అమ్ముడుపోయే ప్లాట్స్‌ను కార్పొరేషన్‌కు ఎత్తిపెట్టాలి. ఈ నిబంధనలతో కట్టడాలు కట్టినా ఆ భారం వినియోగదారుల నెత్తినే పడక తప్పదు. నెల్లూరులో అపార్ట్‌మెంట్లు ఇక డబ్బున్న వాళ్లకే తప్ప మధ్య తరగతీయులకు తీరని కలే!

కష్టాల్లో లారీల యజమానులు!




ఒకప్పుడు నెల్లూరులో బాగా బతికిన లారీ యజమానులకు కష్టాలొచ్చి పడ్డాయి. దీంతో చేతిలో లారీ వున్నా తిప్పుకోలేని దుస్థితి నేడుంది. ప్రతి మూడు సంవత్సరాల కొకసారి లారీడ్రైవర్ల లైసెన్సులు రవాణా శాఖాధికారులు రెన్యువల్ చేస్తారు. రెన్యూవల్ చేయించుకోలేక పోతే డ్రైవర్ బండిని కదపడానికి వీల్లేదు. 20 సంవత్సరాల అనుభవం, డ్రైవింగ్ లైసెన్స్ వున్నవారికి కూడా ఇటీవల ఆర్టీవో వర్గాలు లైసెన్సును రెన్యువల్ చేయడం లేదు. కొత్త లైసెన్సుకు దరఖాస్తు చేసుకోమంటున్నారు. ఈ నిబంధనలతో సంవత్సరం తర్వాతగానీ హెవీ డ్రైవింగ్ లైసెన్సు మంజూరు కావడం లేదు. ప్రస్తుతం ఈ పరిస్థితి మూలంగానే లైసెన్సు వున్న లారీడ్రైవర్లు కరువయ్యారు. దీంతో పలువురు లారీ యజమానులు లారీడ్రైవర్ల అవతారం ఎత్తారు. లేని వారు లారీలను ఖాళీగా పెట్టక

తర్జన నిబంధనలే కారణం

తప్పడం లేదు. జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు లోడు తీసుకెళ్లడానికి ఆర్టీవి అధికారులు పర్మిట్లు ఇవ్వడం లేదు. చెన్నై, కర్ణాటక ఫండ్లు మాత్రం బ్రహ్మాండంగా నెల్లూరులో తిరిగేస్తున్నాయి. పది టన్నుల సామర్థ్యం గల లారీకి మూడు నెలలకు చెల్లించాల్సిన 1500 రూపాయల రోడ్ ట్యాక్స్‌ను మూడు వేలు చేశారు. పది టైర్ల లారీకి రోడ్ ట్యాక్స్‌గా రాష్ట్రంలో 5750 రూపాయలు వసూలు చేస్తుండగా కర్ణాటకలో మూడు వేలు మాత్రమే వసూలు చేస్తున్నారు. గ్రీన్‌ట్యాక్స్, కాలుష్య నివారణ సర్టిఫికేట్‌కు ప్రత్యేక వన్ను, ఇతర రాష్ట్రాలకు వెళ్లే బండ్లకు అదనంగా మెకానికల్ ట్యాక్స్‌లు పెరగడం, డీజిల్ రేట్లు బాగా పెరిగినా, దొరకక పోవడంతో నెల్లూరులో లారీల నిర్వాహకులకు కష్టాలు మొదలయ్యాయి.

అష్టమ వర్ధంతి



కీ॥శే॥ శ్రీ జక్కా రంగారెడ్డి

(మరణం - 18.09.2000)

మహనీయుని దివ్యస్మృతికి
మా భాష్పాంజలి

జక్కా కామేశ్వరమ్మ (భార్య)

కుమారులు

జక్కా కోదండరామిరెడ్డి
జక్కా శ్రీనివాసులురెడ్డి
జక్కా శివనారాయణరెడ్డి

మరియు

కుటుంబసభ్యులు

నెల్లూరులో స్పెషల్ బ్యాండ్ పార్టీ!

సంగీత, సాహిత్యాలు రెండింటిపై చిన్ననాటి నుండి వుండే మక్కువ కారణంగా ఆయా రంగాల్లో ప్రవేశం పొందుతారు. చిరు ప్రాయంలో సినిమాలు, ఇతరత్రా ప్రభావం వల్ల సంగీతంపై మక్కువ పెంచుకొని సంగీతంలో నిష్ణాతులైన వారు కొందరైతే, సంగీత సాధనను దీక్షగా చేపట్టి విద్వాంసులుగా పేరు తెచ్చుకొన్నవారు మరి కొందరు. ఎందరో మహానుభావులు, సంగీత సరస్వతులు, విఖ్యాత సంగీత దర్శకులు గురించి తెలుసుకొని వుంటాం. అందుబాటులో వున్న పరికరాలతో సాధన చేసి మహాసంగీత జ్ఞానులుగా పేరు తెచ్చుకొన్నవారు, గాలి పాటలు పాడుకుంటూ తర్వాత గొప్ప గాయనీగాయకులుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్నవారు దేశంలో, సంగీత ప్రపంచంలో ఎందరో వున్నారు. అలాంటి వారితో పాటు తమ కడుపు నింపుకొనేందుకు, కుటుంబాలను పోషించుకొనేందుకు, తమ కాళ్ళపై తాము నిలబడడమేకాక వది మందికి ఉపాధి కల్పించేందుకు సంగీతకారులు, గాయకులు, ఆర్కెస్ట్రాలు ఎన్నో వున్నాయి. ఏ ప్రాంతంలో చూసినా, ఏ వీధిలో చూసినా ఇలాంటి ఆర్కెస్ట్రాలు, సంగీతకారులు మనకు తారస పడుతూ వుంటారు. అలాంటి కోవకు చెందిన వారే మ్యూజికల్ బ్యాండ్ పార్టీలు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా, గ్రామోత్సవం జరిగినా, పెండ్లిళ్లు, తిరునాళ్లు, ఎలాంటి వేడుకలైనా, పెద్దపెద్ద అంగళ్ల ప్రారంభోత్సవాలైనా బ్యాండ్‌పార్టీలు వుండాల్సిందే. మంచి ఉత్సాహాన్ని, ఊపును తెస్తూ ఆయా కార్యక్రమాలకు తగినట్లు గ్రాండ్‌గా కనపడేలా చేయడంలో బ్యాండ్ పార్టీలు ప్రధాన



పాత్ర పోషిస్తాయి. పురవీధులు దద్దరిల్లేలా తమ వాయిద్య ఘోషతో బ్యాండ్ పార్టీలు సృష్టించే హడావిడి అంతా ఇంతా కాదు. పాపులర్ సినీ గీతాలను వీనుల విందుగా అంతే స్థాయిలో ఏమాత్రం తీసిపోనిరీతిలో పాడుతూ ప్రజలను ఉత్సాహపరుస్తూ వీరు సృష్టించే రడబడలు చూసి తీరాల్సిందే. అప్పటి వరకు దళిగా వున్న కార్యక్రమం ఈ బ్యాండ్ పార్టీల రాకతో మంచి ఊపును, ఉత్సాహాన్ని సంతరించుకొంటుదనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నవరాత్రులు, గణేష్ ఉత్సవాలు, దసరా పండుగలు సందర్భంగా వీరికి మంచి డిమాండ్ వుంటుంది. పాపుల వార్షికోత్సవాలు, ప్రారంభోత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాలప్పుడు ఈ మ్యూజికల్ బ్యాండ్ పార్టీలు తీరిక లేనంతగా వుంటాయంటే వీటికి ఎంత డిమాండ్ వుందో అర్థం చేసుకోవచ్చు. నగరంలో జరిగిన గణేష్ ఉత్సవాల సందర్భంగా పలువురు నిర్వాహకులు ఇల్లాలోని బ్యాండ్ పార్టీలతోపాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వీరిని పిలిపించి ప్రజలకు మంచి కాలక్షేపం కల్పించారు. పల్లాలను పోలివుండే వాయిద్యాలపై వాయించే తరుకు చెవుల తుప్పువదలి పోతుంది. పండుగలు, ఉత్సవాలు, వివాహ వేడుకల సమయంలో తమకు బాగా డిమాండ్ వుంటుందని, మిగత సమయంలో ఖాళీగా వుండాల్సి వస్తున్నదని బ్యాండ్‌పార్టీల సభ్యులు చెబుతున్నారు. దీనిని ఆధారంగానే తమ కుటుంబాలను పోషించుకొంటున్నామని నిర్వాహకులు చెప్పున్నారు. కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు ఏది చేసినా, ఎలాంటి కార్యక్రమం నిర్వహించినా పొట్ట నింపుకోవడం కోసమే అన్నది తెలిసిందే.



డిజిటల్ కెమెరాలకు డిమాండ్!

కాలం ప్రవాహంలా పరుగెడుతుంటుంది. పరిగెత్తే కాలం లాంటి జీవితంలో ప్రతిక్షణం మధురమైనది, విలువైనది కూడా. అలాంటి జీవితంలో మధురస్మృతులను, తీపిగుర్తులను జీవితాంతం గుర్తుచేసేవే ఫోటోలు. పదికాలాలపాటు భద్రంగా హృదయాంతరాలలో తీపి జ్ఞాపకాలుగా వుంచుకొనేందుకు ఫోటోలు ఎంతగానో దోహదం చేస్తాయి. తరాలు మారినా, వ్యక్తులు దూరమైనా చెరిగిపోని మధుర స్మృతులకు చిహ్నంగా ఫోటోలు నిలచిపోతాయి. అనుబంధాలను గుర్తుచేస్తుంటాయి. అలాంటి ఫోటోలను తీసే కెమెరాలు ఎంత విలువైనవో వాటి ధరను బట్టి లెక్కించలేము. పూర్వకాలంలో కెమెరాలు, ఫోటోలు అందుబాటులో లేని సమయాల్లో చిత్రాలను కుంచె సహాయంతో ఆయావ్యక్తుల రూపురేఖలను తీర్చిదిద్దేవారు. కెమెరాలు వాడుకలోకి రావడంతో అవి ఎంతగానో జనబాహుళ్యంలో చోటు సంపాదించాయి. పేరు ప్రఖ్యాతులు గడించాయి. పెద్ద పెద్ద కెమెరాల సహాయంతో ఫోటోలు తీసేవారు. బ్లాక్ అండ్ వైట్ నుంచి రంగుల హరివిల్లు లాంటి ఫోటోలను తీసుకొనే సాంకేతిక అభివృద్ధి సాధించాం. ఏ కార్యక్రమమైనా, పండుగలు, పేరంటాలు, వివాహ వేడుకలు, వార్షికోత్సవాలు, జాలీ ట్రిప్పులు, కళాశాల, సూళ్లు మూసింపు కార్యక్రమం ఇలా ఏ కార్యక్రమమైనా ఫోటోలు తీయించుకోవడం అనేది జన జీవితంలో ఒక అలవాటుగా మారింది. క్రొత్త ప్రదేశాలకు, ప్రాంతాలకు వెళ్లినప్పుడు, ప్రకృతి అందాలను తిలకించినప్పుడు వాటిని కెమెరాలలో బంధించడం అనేది పలువురికి వున్న హాబీ. ఫిల్మ్‌రోల్స్‌ను వుపయోగించి ఫోటోలు తీయడం అన్న అలవాటుకు డిజిటల్ కెమెరాల రాకతో కాలం చెల్లినట్లయింది. ఫిల్మ్‌రోల్స్ అయిపోవడం, వాటిని డెవలప్ చేసి ఆ నెగటివ్‌లను ప్రింటింగ్‌కు ఇవ్వడం అనే కార్యక్రమానికి స్వస్తి చెప్పి సులభంగా వుండే డిజిటల్ కెమెరాలను వాడుతున్నారు ఈనాడు ప్రతిఒక్కరూ. ఎన్ని ఫోటోలనైనా సులభంగా తీసుకొనే సదుపాయం, సౌలభ్యం ఈ డిజిటల్ కెమెరాలకు వుండటం వల్ల ఇటీవల కాలంలో వీటి వాడకం పెరిగిందనే చెప్పవచ్చు. డిజిటల్ కెమెరాను ఉపయోగించి తీసిన ఫోటోలను చిప్ సహాయంతో కంప్యూటర్‌కు అనుసంధానం చేయడం ద్వారా క్షణాల్లో ఫోటోలు సిద్ధమవుతున్నాయి. సోనీ, కెనాన్, నికాన్, కొడాక్, ఫ్యూజికెమ్, ఒలంపస్, పెంటాక్స్ తదితర కంపెనీలు ఈ డిజిటల్ కెమెరాలను తయారు చేసి అందిస్తున్నాయి. డిజిటల్ కెమెరాల ధర ఇటీవల కాలంలో తగ్గడంతో పలువురు డిజిటల్ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లు సైతం డిజిటల్ కెమెరాలను వాడుతున్నారు.



కళాత్మకత వుట్టిపడే ప్రమిదలు!

భగవంతున్ని పూజించడం అనేది ఆయా వ్యక్తుల నమ్మకాన్ని, దేవునిపై వారికి గల విశ్వాసాన్ని బట్టి ఆధారపడి వుంటుంది. భగవంతునిపై అచంచల విశ్వాసం గల వారు పలురకాలుగా భగవత్ ప్రార్థనలు చేస్తుంటారు. తమ కష్టాలు తీరాలని, శుభం కలగాలని కోరుకొంటూ వుంటారు. పూజా విధానాల్లో పలురకాలు వున్నట్లే, ఎవరి అలవాట్లు, అభిప్రాయాలు వారివి. వారివారి ఇష్టాఇష్టాలకు అనుగుణంగా, నమ్మకంతో దేవుళ్లను కొలుస్తుంటారు. మొక్కులు తీర్చుకొంటుంటారు. ఎవరు ఎలా చేసినా సమాజంలో భగవంతుని పూజించే ముందు, ప్రార్థించే ముందు దీపాన్ని వెలిగించడం అనేది మన



దేశంలో సాంప్రదాయంగా వస్తున్న ఆచార వ్యవహారాల్లో ఒకటి. పురాతన కాలం నుంచి ఈ ఆచారం, సాంప్రదాయం కొనసాగుతూనే వుంది. నూనె పోసి పత్తితో చేసిన వత్తులను ఉపయోగించి దీపారాధన చేయడం ఒక ఆనవాయితి. దీపం జ్ఞానానికి సూచకం. చీకటిని పారద్రోలి వెలుగును ఇచ్చేది కాబట్టి మనలోని అంధకారాన్ని పారద్రోలి వెలుగు నింపాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దీపారాధన చేస్తుంటారని పెద్దలు చెబుతుంటారు. భక్తి గొలిపే ఈ దీపారాధనను చేసేందుకు ప్రమిదలు అవసరం అవుతాయి. మునుపటి రోజుల్లో మట్టితో చేసిన ప్రమిదలను వినియోగించేవారు. తర్వాత తర్వాత వెండితో చేసినవి, స్టీల్‌తో చేసినవి, మెటల్‌తో తయారుచేసిన కుందులను, ప్రమిదలను వాడటం అలవాటుగా మారింది. నాటి రోజుల్తో పోలిస్తే నేటి ఆధునిక కాలంలో భక్తి శ్రద్ధలు కొంత తగ్గినట్లు కన్పించినా కార్తీకమాసం, దీపావళి తదితర పర్వదినాలలో ఈ దీపాలకు మంచి గిరాకి వుంటుంది. పాతతరాన్ని గుర్తుకు తెచ్చేలా ఇటీవల తిరిగి మట్టితో చేసిన ప్రమిదలను ఎక్కువగా వాడుతున్నారు. వీటితోపాటు పలు మోడల్స్‌లో, క్రొత్తగా వుండే దీపపు ప్రమిదలు దొరుకుతున్నాయి. పింగాణితో చేసిన బోలెడన్ని ప్రమిదలు కళాత్మకత వుట్టి పడేలా వచ్చి వున్నాయి. దీపపు కుందులను, ప్రమిదలను తయారు చేయడం వృత్తిగా చేపట్టి వలు కుటుంబాలు జీవనాన్ని సాగిస్తున్నాయి. పండుగ రోజుల్లో వీటి అమ్మకాలు సాధారణ రోజులతో పోలిస్తే ఎక్కువగా వుంటున్నాయని తయారీదారులు చెప్పున్నారు. ప్రతి పనిలోనూ, ఏ కార్యక్రమం నిర్వహించినా, ఏ పూజ చేసినా ఆకర్షణీయంగా వుండాలని కోరుకొనే వారు క్రొత్తక్రొత్త ప్రమిదలను ఉపయోగించి పూజలు చేసుకొనేందుకు అనువుగా ఇవి బజార్లో దొరుకుతున్నాయి. దేవుడి మీద నమ్మకాలు, అపనమ్మకాల సంగతి ప్రక్కన పెడితే దీపారాధన చేసే వారికి అవసర మైన వస్తువులను తయారు చేస్తూ కుటుంబాలను పోషించుకొనే వారి సంఖ్య ఎక్కువనే చెప్పవచ్చు.







రాజీవ్ స్వగృహలో నానా చండాలం

నెల్లూరు ఇరుకాళమ్మ గుడి సమీపంలో నిర్మించిన రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్లలో జనం ఊహించినట్లు చేరలేదు. చాలా అపార్ట్‌మెంట్‌లు ఖాళీగా వున్నాయి. నగరానికి దూరంగా చాటుమాటుగా వుండడంతో మందు బాబులు, వ్యభిచారులకు ఇవి స్వర్గ ధామాలుగా మారాయి. చీకటిపడగానే

మందుబాబుల పొందులతో సందడి

మందుబాబులు ఇక్కడ కూడుతున్నారు. ఖాళీగా వుండే అపార్ట్‌మెంట్‌లలో ఓపికున్నంత సేపు మందు కొడుతున్నారు. ఎక్కడిడెక్కడి నుంచో వ్యభిచారులు వస్తున్నారు. ఇటీవల పోలీసులు తమకు ఫోన్ ద్వారా వచ్చిన పక్కా సమాచారంతో ఇక్కడ వ్యభిచారం చేస్తున్న రెండు జంటలను అరెస్ట్ చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ముఖ్య మంత్రి చేతులమీదుగా ప్రారంభించిన ఈ ప్రతిష్టాత్మక గృహాలు చండాలపు వనులకు నిలయాలుగా మారడం బాధాకరం. అన్నిచోట్ల రాజీవ్ స్వగృహ రెండు, మూడు వెంచర్లు జరిగినా నెల్లూరులో జరిగిన ఒకటీ... ఈవిధంగా తయారుకావడం ఎవరి తప్పిదం?

నెల్లూరులో హైటెక్ రికార్డు డ్యాన్స్!

నెల్లూరు పోలీసులు పై అధికారులు చెబితేనో, రాజకీయ నాయకులు ఒత్తిడి చేస్తేనో డ్యూటీ చేస్తున్నారు. మిగతా సమయంలో తమ కళ్ల ముందు ఏమి జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. మామూలుగా జిల్లాలో ఏ పండుగకో పబ్బానికో గ్రామస్తులు రికార్డు డ్యాన్సులు పెట్టుకొంటే పొట్ట కూటి కోసం వచ్చిన పెద్దాపురం, చిలకలూరి

తొరవ 14వ పేజీలో

అక్రమ నీటివ్యాపారులకు అండదండలా?



పాతరోజుల్లో భూమిని నమ్ముకొని బ్రతకమని పెద్దలు చెప్పేవారు. నీటిని అమ్ముకో బ్రతకమని చెప్పే రోజులివి. నెల్లూరు కార్పొరేషన్ కొళాయిల ద్వారా సరఫరాచేసే నీటిని తాగిన నగర ప్రజలకు టైఫాయిడ్, డయేరియా, కామెర్ల వ్యాధులు వస్తుండడంతో ఈ

బయసేవ గుర్తింపు లేదన్నా బోడుగా అమ్మేరాలు

నీటిని తాగడం మానేశారు. ఓపిక వున్న వారు నీటిని కాచుకొని తాగుతుండగా, మెజార్టీ ప్రజలు వాటర్ క్యాన్ల కొనుగోలు చేసి తాగుతున్నారు. నెల్లూరు నగరంలో రోజుకు 15 లక్షల లీటర్ల నీటి క్యాన్లు అమ్ముడుపోతున్నాయంటే ఎంతమేర నీటిని తాగుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, హోటళ్లు అక్కడా ఇక్కడా అని లేకుండా ప్రతిచోటా ఈ నీటినే తాగుతున్నారు. వాటర్ క్యాన్ల వ్యాపారం చేసే కంపెనీలు నగరంలో పది వరకు వున్నాయి. వీటిలో ఆర్ఎస్, ఆర్ఆర్, తృప్తి, ఎస్వి బ్రాండ్ల వాటర్ కంపెనీలకు గుర్తింపే లేదు. వీరు చిన్న క్యానుతొమ్మిది, పెద్ద క్యానును 15 రూపాయలకే షాపుల వాళ్లకు ఇచ్చేస్తుండడంతో వారూ ఉత్సాహం చూపిస్తున్నారు. బోరు నీటిని డైరెక్ట్‌గా క్యాన్లలో పట్టేసి మార్కెట్‌కు తెస్తున్నారు. క్యాన్లను శుభ్రం చేయడం లేదు. దీంతో వాటిలోని మట్టి,

తొరవ 14వ పేజీలో



ఇవ్వనవ్వడు ఈ బోర్డు ఎందుకు?



ఈ కాటా ఎవరి కన్నీళ్లు తుడవను?

కూరగాయల మార్కెట్‌లో దాదాగిరి!

నెల్లూరు ఎసిసుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్‌లోని వ్యాపారులు అక్రమాలు, దౌర్జన్యాలకు హద్దువద్దులే కుండా పోతుంది. ఇక్కడ వ్యాపారులు తూచిందే తూకం; చెప్పిందే రేటు. నగర నడిబొడ్డులో జరుగుతున్న ఈ దాదాగిరికి అండదండలందించేది ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, మార్కెట్ నాగేశ్వరరావు అనే విషయం అందరికీ తెలిసిందే. కానీ వీరిని నిలువరించే వారేలేరు. మార్కెట్‌లో కొనుగోలుదారులను ఆటపట్టించను కొందరు వ్యాపారులు అక్కడక్కడ పావుకిలో కూడా ఇస్తామని అట్ట బోర్డులు పెట్టి వున్నారు. నాలుగు రోజుల క్రితం వీటిని చూసి నిజమని నమ్మిన ఓ అమాయకుడు భార్యాబిడ్డలతో కలిసి వచ్చి పావుకిలో బెండకాయలు అడిగాడు. బెండకాయల ధర కిలో ఇరవై రూపాయలు పలుకుతున్నప్పుడు పావుకిలో అడగడం తప్పుకాదు. కానీ కూరగాయల షాపు నిర్వాహకుడు పావుకిలో తిసే ఇంతగా లావు వున్నావా? అని వ్యాఖ్యానించాడు. ఈ హేళనను తట్టుకోలేక ఆ

పావు కిలో అడిగితే కొనుగోలుదారుడిని కొట్టిన కూరగాయల వ్యాపారులు.

వ్యక్తి ఎందుకు బోర్డు పెట్టారనగానే వ్యాపారులంతా కూడి భార్యాబిడ్డల ముందే ఆయనను చడామడా కొట్టారు. ఇటువంటి దృశ్యాలు మార్కెట్‌లో మామూలే. చక్కగా బట్టలేసుకొని వెళ్లిన మహిళలను వెటకారంగా మాట్లాడే దగుల్బాజీలు మార్కెట్‌లో కోకొల్లలు.

కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిన ఈ తరుణంలోనూ మార్కెట్‌లో అరకిలోకు తక్కువగా కూరగాయలు ఇవ్వడం లేదు. టమోటాలైతే వది రూపాయలకు ఎన్ని వస్తే అన్ని కొనాలి. తూకం గూర్చి ప్రత్యేకంగా ప్రస్తావించనక్కరలేదు. కిలోకు 750 గ్రాములే వస్తాయి. నామ్‌కేవాస్తేగా వినియోగదారుల సంఘం ఒత్తిడి మేరకు మార్కెటింగ్ శాఖ తూకం సరిచూసుకొనే కాటా ఏర్పాటు చేసినా అక్కడ ఎవరూ వుండరు. నెల్లూరు ఫోర్‌టౌన్ ఎస్ఐ సామాన్యులపై తరచూ లాఠీ ఎత్తుతుంటారు. ఒకసారి ఆయన సామాన్యుడిగా మార్కెట్‌కు వెళ్లి నలుగురు తప్పుడు వ్యాపారస్తులకు నలుగుపెడితే ప్రజలూ సంతోషిస్తారు... ఎస్ఐ చేతిజిల వదులుతుంది.

డూప్లికేట్ పోలీసుల దందా

ఇప్పటికే కొందరు పోలీసులు చేస్తున్న అక్రమ వసూళ్లు, నీచనికృష్ట కార్యక్రమాలు చాలవన్నట్లు వీరికి తోడు నకిలీ పోలీసులు దొరికిన వారివద్ద దొరికినంత దోచుకొంటూ అడ్డుపడ్డ వారిని చితకబాదుతున్నారు. చెన్నై-కలకత్తా జాతీయ రహదారిపై నకిలీ పోలీసులు తమ దందాను కొనసాగిస్తున్నారు. గత యేడాదిగా జాతీయ రహదారిపై రోజుకు 1500లకు పైగా ఐరన్ఓర్, ఇసుక లారీలు తిరుగుతున్నాయి. ఈ లారీల వద్ద మామూళ్లు వసూలు చేయడం పోలీసులకు అలవాటు. దీన్ని బాగా గమనించిన కొందరు యువకులు

జాతీయ రహదారిపై లారీలు ఆపి వసూళ్లు!

పోలీసుల మాదిరి కటింగ్ చేయించుకొని, ఖాకీ ప్యాంటు, టీ షర్టు. చేతిలో లాఠీ తీసుకొని మోటారు సైకిళ్లపై బయలు దేరుతున్నారు. ఒక్కోరోజు ఒక్కోచోట మోటారు సైకిళ్లు ఆపి లారీల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారు. రాత్రిపూట పోలీసు గస్తీ వుంటుందని భావిస్తున్న వీరు పగలు తమ దందాను కొనసాగిస్తున్నారు. వీరు ఏ ప్రాంతీయులు... ఈ దందాకే పరిమితమవుతున్నారా... మరేదైనా దుర్మార్గపు పనులు చేస్తున్నారా అనేది అసలు పోలీసుల నిఘాను విచారణలో గానీ తేలదు.



ఐటిడిఏ పిఓ రమేష్



డ్వామా పిఓ రామచంద్ర

అనర్హులకు అందలం!

ప్రాధాన్యత కలిగిన పోస్టులు, నిధులు ఎక్కువగా వచ్చే అవకాశం వున్న శాఖలలో నియామకం కోసం ఇటీవల కాలంలో రాజకీయ పైరవీలు ఎక్కువయ్యాయి. ఇతరులకు అవకాశం దక్కకుండా అన్ని కీలక పోస్టులను తామే అనుభవించాలన్న కోరిక కొందరు అధికారులలో బలంగా నాటుకుపోయింది. ఎన్ని అవినీతి ఆరోపణలు, విమర్శలు వున్నా ఏమాత్రం పట్టించుకోకుండా రాజకీయ జోక్యం వుంటే చాలు అటువంటి వారిని కీలక పోస్టులలో నియమిస్తుంటారు జిల్లా ఉన్నతాధికారులు. ఒక అధికారికి కీలక బాధ్యతలు అప్పగించాలంటే ఆ అధికారి ప్రవర్తన, గతంలో పనిచేసిన శాఖలలో ఏదైనా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారా? ఆరోపణలు ఎదుర్కొన్నారా? అని క్షుణ్ణంగా పరిశీలించాలి.

తాజాగా ఇద్దరు అధికారులను కీలక పోస్టులలో నియమించడం జరిగింది. ఈ ఇద్దరు అధికారులపై ఏ విధమైన అవినీతి ఆరోపణలు లేవనుకోవడం పొరపాటే. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటిడిఏ) ప్రాజెక్టు అధికారిగా రామచంద్రను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌గానూ, వెనుకబడిన తరగతుల సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్‌ను ఐటిడిఏ

కీలక పోస్టుల్లో రమేష్, రామచంద్ర

ప్రాజెక్టు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఇద్దరు అధికారులపై శాఖపరంగా గతంలో కొన్ని ఆరోపణలు తలెత్తాయి. ఐటిడిఏ పి.ఓగా వున్న రామచంద్ర

తొరవ 14వ పేజీలో





మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా వుండాలి. క్రమాధిక్యత. కళత్రసంబంధాలు చక్కగా వుండవు. ధనాదాయం సాధారణం. సంతానమూలంగా ఖర్చులు. ఇంటిలో పెద్దల ఆరోగ్యం అందోళనకరం. సోదరులు సాయమందిస్తారు. ఆధ్యాత్మిక చింతన పెంచుకోవాలి. ప్రయాణాలు సుముఖంగా సాగవు. శత్రువుల బాధ వుండవచ్చు. ఉద్యోగంలో క్రమాధిక్యత, జీవశక్తి తగ్గుముఖం పడుతుంది. రాజకీయులు తొందరపాటు పడలాలి.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

సంతానం తమ బాధ్యతల నెరిగి ప్రవర్తించి పెద్దల్ని తృప్తి పరుస్తారు. ధనాదాయం సాధారణం. భార్యాభర్తల నడుమ చిన్న చిన్న తగాదాలుండవచ్చు. సోదరులతో సంబంధాలు మెరుగుపడతాయి. రాజకీయులు దూకుడుగా వ్యవహరించరాదు. ఆలోచించి అడుగువేయడం మంచిది. దైవదర్శనం చేసుకొంటారు. గృహిణులు ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మెలగాలి. వ్యాపారులకు ఆర్థిక లావాదేవీలు చక్కగా వుంటాయి.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొంటాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. భార్యాభర్తల నడుమ అభిప్రాయబేధాలు తగ్గుతాయి. అన్నిపనులు ధైర్యంగా ముగుస్తారు. అలసట, నిద్రలేమి వుండవచ్చు. కోపావేశాలకు లోనుకావద్దు. వ్యాపారులకు పోటీలు అదుపులో వుంటాయి. బాకీలు వసూలవుతాయి. రాజకీయులు ఉత్సాహంగా కానవస్తారు. ఉద్యోగులు తమ పైఅధికారుల మెప్పు పొందుతారు.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ప్రభుత్వ సంబంధిత కార్యకలాపాలు ఆటంకాలు లేకుండా సాగుతాయి. సంఘంలో పలుకుబడి గలవారితో సత్సంబంధాలు ఏర్పడతాయి. సంతానం భవిష్యత్తుకు మంచి పథకాలు ఏర్పరుస్తారు. కుటుంబసభ్యులతో వుంటూ వచ్చిన అభిప్రాయబేధాలు తగ్గుముఖం పడతాయి. తల్లి ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారులకు మంచి సమయం. పనివాండ్ర తోడ్పాటు చక్కగా వుంటుంది. కళాకారులకు, వృత్తిపరులకు మంచికాలం.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

సంఘంలో, సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు. అవసరమైనంత ధనం చేతిలో దొర్లుతుంది. కోపం తగ్గించుకోవాలి. ఖర్చులు అధికం అనిపించవచ్చు. ఏదైనా సొంత చేతుల మీదుగా చేయడం మంచిది. ఇతరులపై పూర్తిగా ఆధారపడవద్దు. వివాహాలు ఎదురుచూచే వారికి నిశ్చయమవుతాయి. చుట్టుప్రక్కల వారి వల్ల మేలు జరుగుతుంది. వ్యాపారులు ముఖ్య నిర్ణయాలు తీసుకొంటారు.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్య బాధ వుండవచ్చు. చిన్న చిన్న గాయాలు తగిలే అవకాశం వుంది. అధికంగా మానసిక ఆందోళన వుంటుంది. కొన్ని పనుల్లో అడ్డంకులు తొలగుతాయి. సోదరులు సాయమందిస్తారు. సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. దైవానికి సంబంధించిన మొక్కుబడులు మరచి పోకుండా ఈవారంలో తీర్చండి. రాజకీయులు నోరు పారేసుకోరాదు. విమర్శలు తగవు.

వారఫలాలు

తేది 13-9-2008 నుంచి 19-9-2008 వరకు సింహ,కన్యల్లో రవి; కన్యలో కుజ, బుధ, శుక్రులు; ధనస్సులో గురువు; సింహంలో శని; మకరంలో రాహువు; కర్కాటకంలో కేతువు; మకర, కుంభ, మీనమేషాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

13వ తేదీ శని త్రయోదశి.
14వ తేదీ అనంతపద్మనాభ వ్రతం.
15వ తేదీ మహాలయ పక్ష ప్రారంభం.
17వ తేదీ ఉండ్రాళ్ల తద్ది.
శుభముహూర్తాలు లేవు.

సెప్టెంబరు తిధులు

భాద్రపద శుద్ధ

13	శని	త్రయోదశి	సా.3.53గం.ల.వ
14	ఆది	చతుర్దశి	మ.3.31గం.ల.వ
15	సోమ	పౌర్ణమి	మ.2.32గం.ల.వ

భాద్రపద బహుళ

16	మంగళ	పాడ్యమి	మ.1.04గం.ల.వ
17	బుధ	విదియ	ఉ.11.10గం.ల.వ
18	గురు	తదియ	ఉ.8.58గం.ల.వ
19	శుక్ర	చవితి	ఉ.6.37గం.ల.వ
		పంచమి	తె.4.11గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



తుల
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ1,2,3 పా.)

ఆరోగ్యం కుదుట పడుతుంది. ఉత్సాహంగా అన్ని పనులు సాగుతాయి. ప్రఖ్యాతుల పరిచయాలు లాభిస్తాయి. కన్నెపిల్లలకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. దూరప్రయాణాలు లాభిస్తాయి. సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. ప్రభుత్వ సంబంధిత కార్యకలాపాలు అనుకూలంగా సాగుతాయి. వాహనాలు రిపేరు చేయిస్తారు. ఖర్చులు తగ్గిస్తారు. సోదరుల వల్ల, సంతానం వల్ల మేలు జరుగుతుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

నూతన వస్త్రాభరణాలు కొంటారు. భార్యాభర్తల నడుమ అనురాగం అధికమవుతుంది. సంతానం విద్యావిషయాల్లో చురుగ్గా పాల్గొని మనస్సుకు తృప్తినిస్తారు. సోదరుల తోటి గొడవలు తగ్గుముఖం పడతాయి. బంధుమిత్రులు తమ వంతు సాయం అందిస్తారు. సమాజంలో ముఖ్యులతో సత్సంబంధాలు ఏర్పడతాయి. రాజకీయులకు ఉత్సాహకరమైన కాలం. ఆస్తి సంబంధిత గొడవల్లో సుముఖమైన పరిస్థితులు ఏర్పడుతాయి.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వపాదం)

భార్యాభర్తల మధ్య అభిప్రాయభేదాలు పెంచుకోవద్దు. సర్దుబాటు స్వభావం పెంచుకోవాలి. కన్నెపిల్లలకు వివాహాదులు నిశ్చయమవుతాయి. రాజకీయులు ఎట్టి పరిస్థితుల్లోను ఎవరినీ విమర్శించవద్దు. ధనాదాయం కోరినంతగా వుంటుంది. సంతానమూలంగా ఖర్చు వుంటుంది. ప్రయాణాలు కష్టాన్ని, అలసటనిస్తాయి. ఎట్టి పరిస్థితుల్లో ఎవరికీ జామీన్ ఇవ్వవద్దు. సోదరులు అవసరానికి చేయందిస్తారు. వ్యాపారులకు అందోళననిచ్చే కాలం.



మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

నూతన వస్త్రాభరణాలు కొంటారు. కోపావేశాలు తగ్గించుకోవాలి. నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. సమాజంలో ప్రముఖులతో సంబంధాలు ఏర్పడతాయి. ఆగిపోయిన పనులు ఒక కొలిక్కి వస్తాయి. ఆధ్యాత్మిక చింతనలో పెద్దల సేవలో మనస్సు పోనివ్వాలి. సంతానానికి అవసరమైన పనులు పూర్తి చేస్తారు. వారి కోరిక తీరుస్తారు. వ్యాపారులకు పోటీలు తగ్గుముఖం పడతాయి. బాకీలు వసూలవుతాయి. రాజకీయులకు, వృత్తిపరులకు మేలైనకాలం.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఆధ్యాత్మిక విషయాలకు అగ్రతాంబూలం ఇవ్వాలి. గృహనిర్మాణాది కార్యక్రమాలు చేపడుతారు. అప్పుల బాధలు తొలగుతాయి. ఎదురుచూసిన చోట నుంచి సాయం అందుతుంది. ప్రముఖులతో సంబంధాలు ఏర్పడతాయి. ప్రభుత్వ కార్యకలాపాలు సుముఖంగా సాగుతాయి. కన్నెపిల్లలకు వివాహాదులు నిశ్చయమవుతాయి. పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. వ్యాపారులకు మంచి సమయం.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కోరిన వస్తువు లభిస్తుంది. దైవచింతన, యోగాదుల్లో ఎక్కువగా కాలం గడుపుతారు. ఆగిన పనులు కొనసాగుతాయి. భార్యాభర్తల నడుమ సదవగాహన వుంటుంది. ఉత్సాహశక్తి పెరుగుతుంది. కొద్దిగా కోపం, వత్తిడి వుండవచ్చు. ప్రభుత్వ సంబంధిత పనులు బాగా జరుగుతాయి. వ్యాపారులకు రావలసిన బాకీలు అందుతాయి. పనివాళ్లతోడ్పాటు బాగా వుంటుంది. ఉద్యోగులు పైవారి ఆదరణకు పాత్రులవుతారు.

స్వర్గనరకాల నిచ్చెనలు మెట్లు!

ఎస్.ఉమాచౌదరి హైదరాబాద్

* పశ్చిమం ఇంటికి మెట్ల నిర్మాణం ఎలా వుండాలి? ఎందువల్ల?

పశ్చిమం ఇంటికి నైరుతి మెట్లు నిర్మించుకోవాలి. అవి తూర్పును చూస్తాయి. పశ్చిమం వరుణ స్థానానికి, తూర్పు ఇంద్రస్థానం 'బ్రహ్మస్థానం' ఇది శుభాలకు నెలవని వాస్తు మహర్షుల ఉవాచ.

టి.కె.వినీష్ నెల్లూరు

* స్పిన్నింగ్ మిల్స్ కాలనీలో పశ్చిమ గృహానికి తూర్పు మెట్లున్నాయి.

పశ్చిమ గృహానికి తూర్పు మెట్లు 'అపభ్రంశం' 'ఇంద్రస్థానం' భ్రష్టమవుతుంది. గృహస్తు ఆర్థిక, ఆరోగ్య సమస్యతో సతమతమవుతాడు.

ఎన్.ప్రవీణ్‌చౌదరి నెల్లూరు

* నాలుగు దిక్కుల ఇళ్లకు ఏవి ఉచ్చస్థానాలు, నీచస్థానాలేవి?

తూర్పు ఆగ్నేయం, పడమర నైరుతి, ఉత్తర వాయువ్యం, దక్షిణ నైరుతి మెట్లకు ఉచ్చస్థానాలు. తక్కిన స్థానాలన్నీ నీచస్థానాలు.

పి.శ్రీలత ఒంగోలు

* ఉత్తరం యింటికి తూర్పు రోడ్డు కూడా వుంది. అయితే ఆగ్నేయంలో మాత్రమే మెట్ల నిర్మాణానికి అవకాశం వుంది.

ఉత్తరం యింటికి ఉత్తర వాయువ్యంలో మెట్ల నిర్మాణం జరగాలి. తూర్పు ఆగ్నేయం వ్యాధి, అగ్ని దోషాలనిస్తుంది.

సత్తార్ అబ్దుల్ షేక్ నాయుడుపేట

* దక్షిణం వీధి వున్నందువల్ల హాల్లో నుంచి మెట్లు నిర్మించుకోవచ్చా?

దక్షిణం వీధి వుంటే దక్షిణ నైరుతిలో బయట మెట్లు నిర్మించుకోవాలి. హాల్లో మెట్లు తప్పిదం కాదు. అయితే నైరుతి అగాధం కాకూడదు. అది మృత్యుసదృశం.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

టి.కె.విశ్వనాథ్ అయ్యర్ చెన్నై

* 1932లో ఇల్లు మా తాతగారు నిర్మించారు. తూర్పు ఈశాన్యం అగాధం శ్రేష్టమని కదా శాస్త్రాలు చెప్పాయి.

ఈశాన్యం అగాధం శ్రేష్టమైనా ఈశాన్యం ఐరువు కారాదు. దీపురు పుల్లయినా అది ఐరువే. దారిద్ర్య కారణమే. మీరొకసారి 'వశిష్ట వాస్తు'ను తిరగేయండి.

ఎస్.ఫణికుమార్ చెన్నై

* తూర్పు దక్షిణాలు రోడ్లున్నాయి. దక్షిణం యిల్లు మాది. ఉత్తర వాయువ్యంలో మెట్లున్నాయి.

ఉత్తరం గృహమైనపుడు వాయువ్యం ఉచ్చస్థానం. దక్షిణ గృహం కాబట్టి ఉత్తరం మెట్లు స్త్రీ సమస్యల్ని తెచ్చి పెడతాయి.

వి.సీతారామశాస్త్రి చెన్నై

* 'వాస్తుశాస్త్ర సౌభరి' చదివారా మీరు? చెన్నై గోపాలశెట్టి వారు ప్రచురణ అది?

తెలుగు ప్రచురణ నేను చూడలేదు. జార్జికోలెన్ గారి లండన్ ప్రచురణ ఆంగ్ల గ్రంధాన్ని మాత్రం చదివాను. ఇప్పుడా తెలుగు ప్రచురణ తంజావూరు సరస్వతీ బాండాగారంలో వున్నట్లు తెలుస్తున్నది.

డా॥సేతునారాయణ అయ్యర్ చెన్నై

* 'మెట్లు చూపు' 'దిష్టి చూపు' అంటుంటారు ఏమిటవి?

మెట్లు తూర్పు ఉత్తరాలను చూస్తే 'స్వర్గ' ఫలితాలు. దక్షిణ, పశ్చిమాలను చూస్తే 'నరక' దోషాలు కలుగుతాయన్నది 'చూపు' 'దిష్టి చూపు'ల అర్థాలు.

వి.ఆర్.మధుశాస్త్రి నెల్లూరు

* మెట్లకు 'పిల్లర్'లు వేయకూడదని మీరు 'జమీన్‌రైతు' సంచికల్లో రాశారు. ఎందువల్ల?

పిల్లర్'లు అగాధాల్ని సృష్టించి దిక్‌దోషాల్ని ఆహ్వానిస్తాయి. ఉదాహరణకు నైరుతి పిల్లర్ వల్ల యజమాని రోగ, మృత్యువాత పడతాడు.

పి.కె.ఆనందకృష్ణన్ బెంగుళూరు

* దక్షిణ గృహానికి రోడ్డు నుంచి తొమ్మిది, పశ్చిమగృహానికి ఏడు, తూర్పు, ఉత్తర గృహాలకు మూడు మెట్లు ఉండాలని చెబుతారు. ఎంతవరకు నిజం?

వీధి నుంచి వరండాలోకి ప్రవేశానికి దక్షిణ, పశ్చిమాల్లో నాలుగు లేక ఐదు. తూర్పు ఉత్తరాల్లో రెండు లేక మూడు మెట్లు శాస్త్రాలు సమ్మతించాయి.

కవిత

"జల్లు"

ఘల్లు ఘల్లుమంటూ కురిసి మన్నును
తాకింది, ఇలపై చెలరేగింది జల్లు-
పటుక్కు పటుక్కుమంటూ పడిన చినుకులు
మెల్ల మెల్లగా ఊపందుకొని జల్లయింది
తుప్పర తుప్పరగా పడి తూర్పు గుడేసింది
వానరాకకు యిది ప్రారంభోత్సవమా?
వర్షపు కూతవేటుకు యిది సంకేతమా?
ఎంత ఆనందమో ఆ పిల్లల కళ్లల్లో?
ఎంత ఆశో రైతువీరుల గుండెల్లో?-
పొలాలు శ్వాసతో "హాయ్" అని ఆవులించాయి
హలాలు తుప్పును విదిల్చుకోసాగాయి
చెట్లు చిగురించేందుకు సిద్ధమవుతున్నాయి
వక్షులు రెక్కలు రెపరెపలాడించాయి-
ఆ జల్లు జనులను ఝల్లుమనేలా చేసింది
పుడమితల్లి మోముకు హారతులు అద్దింది
తొలకరి జల్లులు పచ్చికపై జారాయి
అవని స్వాగతిస్తూ మట్టి వాసన లేసింది-

- జయంపు కృష్ణ, హైదరాబాద్.


సమస్యల వలయంలో 2వ డివిజన్!

నగరంలోని 2వ డివిజన్ ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. త్రాగునీరు సరఫరా, డ్రైనేజీ, సిమెంటు రోడ్లు, లోవోల్టేజీ తదితర సమస్యలు ఇక్కడి ప్రజలను వణికిపిడిస్తున్నాయి. నగరానికి శివారుగా వున్న ఈ డివిజన్ గురించి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం దృష్టి సారించి పట్టించుకొన్న దాఖలాలు కనిపించడం లేదు. జనావాసాల మధ్యనే మురికినీరు చేరడం వల్ల దోమలు చేరి అంటువ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీరు కూడా సక్రమంగా సరఫరా కాక ఇక్కట్లు పడుతున్నారు. మహిళలు డివిజన్‌లోని సమస్యల గురించి అధికారులకు తెలిపినా స్పందించడంలేదని చెబుతున్నారు.


2వ డివిజన్ పరిధిలోకి పాత చెక్‌పోస్టు, జాకీర్‌హుస్సేన్ నగర్, మైపాడుగేటు ప్రాంతాలు వస్తాయి. ఈ డివిజన్ నుంచి సిపిఎంకు చెందిన షేక్ మస్తాన్‌బీ కార్పొరేటర్‌గా ఎన్నికైనారు. కార్పొరేటర్ ప్రతిపక్షానికి చెందినవారు కావడం వల్ల డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకోలేక పోయారన్న అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. మునిసిపాల్టీ నుంచి కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన తర్వాత డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశించిన ప్రజలకు తీవ్ర నిరాశే మిగిలింది. లోవోల్టేజీ సమస్య కారణంగా వీధి దీపాలు వెలగడం లేదంటున్నారు. దీంతో రాత్రి సమయంలో చీకటిమయమై దొంగతనాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

కార్పొరేటర్ డివిజన్ అభివృద్ధిపై పెద్దగా పట్టించుకోనందున సమస్యలు అధికమవుతున్నాయి. మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గం అధికారపక్షం కావడం వల్ల ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్లకు సంబంధించిన డివిజన్లలో అభివృద్ధికి నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతున్నారన్న ఆరోపణలున్నాయి. వాస్తవంగా నగరంలోని అన్ని మునిసిపల్ డివిజన్‌ల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయించాల్సి వుండగా కార్పొరేషన్ అధికారులు అధికారపక్షం నేతల మాటలకు తలొగ్గి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పాలక వర్గంలో వివాదాలు ఏర్పడడం నగర ప్రజలకు తెలిసిందే. ఈ వివాదాల పుణ్యమా అని డివిజన్ అభివృద్ధికి శాపంగా మారింది.

2వ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ డివిజన్ అభివృద్ధి ఏవిధంగా జరిగిందన్న దానిపై వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం. చదవండి.




డివిజన్‌లో ఇళ్ల ముందే మురుగు.



నగరంలో మట్టిరోడ్లా?

అభివృద్ధి జరగాలి!

డివిజన్ పరిధిలో ఆశించిన మేర అభివృద్ధి జరగలేదు. కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన తర్వాత మా డివిజన్ అభివృద్ధి జరుగుతుందని అందరం ఎంతో ఆశించాం. ఇతర డివిజన్‌లలో ఏదో రకంగా అభివృద్ధి జరుగుతుంది. మా డివిజన్‌లో మాత్రం అందుకు



భిన్నంగా వుంటుంది. ఇప్పటికైనా సంబంధిత కార్పొరేటర్, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి అభివృద్ధి చేయాలి.

మన్సూర్, స్థానికుడు

అధికారులు పట్టించుకోవాలి!

డివిజన్ అభివృద్ధి గురించి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవాలి. త్రాగునీరు సరఫరా సక్రమంగా జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఒకరోజు సరఫరా జరిగితే రెండు రోజులు జరగదు. వీధి



లైట్లు సక్రమంగా వెలగనందున రాత్రి సమయంలో దొంగతనాలు జరుగుతున్నాయి. అలాగే డ్రైనేజి కాల్వలు సరిగా లేనందున మురికి నీరు నిల్వ వుండి దుర్వాసన వస్తుంది.

బీబీజాన్, స్థానికురాలు.

జిల్లాలో శాంతిభద్రతలు, కేసుల దర్యాప్తు నేతిబీరకాయే!

జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు రోజురోజుకు దిగజారిపోవడంతో జిల్లా ప్రజానీకం యావత్తు తీవ్ర ఆందోళన చెందుతోంది. జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజూ దోపిడీలు, దొంగతనాలు, అత్యాచారాలు తదితర నేరాలు జరుగుతూనే వున్నాయి. నేరాలు అదుపు చేసి శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ అధికారులు పత్తా లేకుండా పోతున్నారు. కేవలం క్రింది స్థాయి పోలీసులకే బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకొంటున్నారు కొందరు అధికారులు. మరికొందరు అధికారులు విచారణ పేరుతో సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తున్నారు. ప్రతి నెల జిల్లా క్రైం సమావేశం నిర్వహించి పెండింగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించడం షరా మామూలుగా జరిగేదే.

జిల్లా స్థాయి అధికారులు పలు దఫాలు ఇస్తున్న ఆదేశాలు ఏ మాత్రం కూడా అమలు పరచిన దాఖలాలు కనిపించడం లేదు. అంతే కాకుండా సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే కూడా సంబంధిత ఎస్‌ఐలు కొందరు స్వీకరించక పోవడం, మరికొందరు స్వీకరించినా కేసులు రిజిస్టర్ చేయక పోవడం వంటి సంఘటనలు జరుగుతూనే వున్నాయి. ఇటువంటి సంఘటనలపై పత్రికల్లోనూ, బాధితులు వ్రాత పూర్వకంగానూ వున్నతాధికారులకు తెలియజేసినా వీటిపై చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలు, ఆరోపణలకు దారితీస్తున్నాయి.



పోలీస్‌స్టేషన్ నిర్వహణ, కేసులు గురించి పట్టించుకోవాల్సిన సబ్-ఇన్స్‌పెక్టర్లు ప్రయివేటు పంచాయితీలలో నిత్యం బిజీగా మునిగి తేలుతున్నారు.

సబ్‌ఇన్స్‌పెక్టర్లు సరిగా విధులు నిర్వహించక పోవడాన్ని గుర్తించిన క్రింది స్థాయి సిబ్బంది సైతం ఇతర పనులపై దృష్టి సారించి కేసులు విచారణ గురించి పట్టించుకోవడం మానేస్తున్నారు. బయట ప్రాంతాల్లో పనిచేస్తున్న ఎస్‌ఐలు, పోలీసులు ఒక మాదిరిగా ప్రయివేటు పంచాయితీలు నిర్వహిస్తుండగా నగరంలోని పలు స్టేషన్ల ఎస్.ఐలు ప్రయివేటు పంచాయితీలు నిర్వహించడమే ప్రధాన లక్ష్యంగా ఎంచుకొంటున్నారు. గత నెలలో 3వ నగర పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి ఒక సివిల్ కేసులో తల దూర్చి ఒక బాకీ విషయమై భార్యా, భర్తలను తీవ్ర వేధింపులకు గురిచేయడంతో వారు మనస్థాపం చెంది ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన అందరికి తెలిసే వుంటుంది.

6వ నగర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సీతారామయ్య ముత్తుకూరులో విధులు నిర్వహించి అక్కడ ప్రజల్లో నిజాయితీపరుడుగా మంచి పేరు తెచ్చుకొన్నాడు. నెల్లూరు నగరానికి వచ్చి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. క్రింది స్థాయి సిబ్బందిపై పట్టు సాధించలేక పోవడం, బాధితులు ఫిర్యాదు చేస్తే వాటిపై విచారించకుండానే రాజీలు కుదర్చడం వంటి సంఘటనలకు పాల్పడుతున్నాడు. నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ వ్యవహారంలో నగర ఎమ్మెల్యే అనుచరుల జోక్యం తప్పక వుంటుంది. దీంతో పోలీసులు నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోలేక నిస్సహాయతను వ్యక్తం చేసిన సందర్భాలు అనేకం వున్నాయి.

ఇలా చెప్పుకొంటూ పోతే ఎస్.ఐలు, పోలీసులు చరిత్ర చాలానే వుంటుంది. వినాయక చవితి సందర్భంగా నగరంలో అన్ని పోలీస్‌స్టేషన్ల సిబ్బందికి భారీగానే ముడుపులు ముట్టాయి. ఉత్సవాల పేరుతో షాపులు, వ్యాపార సంస్థల నుంచి చందాలు వసూలు చేసిన వారు అందులో కొంత భాగాన్ని పోలీసులకు అందజేసినట్లు సమాచారం. దీంతో పోలీసులు బలవంతపు చందాలు గురించి పట్టించుకోకుండా వదిలేశారన్న ఆరోపణలు వున్నాయి.

ఈ వివాదాలు, ఇతర సివిల్ కేసులు కోర్టులలో సంవత్సరాలు తర

తరువ 14వ పేజీలో

నమిత నడుమును కోశారు!



తమిళచిత్ర పరిశ్రమలో తిరుగులేని హీరోయిన్‌గా కొనసాగుతున్న నమితకు ఈమధ్య తన అందం తగ్గిపోయిందనే అనుమానం వచ్చిందట. నిశితంగా చూసుకొంటే నడుము మీద ముడతలు పడిపోయి కొవ్వు పేరుకున్నట్లు గమనించింది. దీంతో హడావిడిగా డాక్టర్ దగ్గరకు వెళ్లే సరికి ఆయన ఫ్యాట్ సకింగ్ (కొవ్వు తీసేసే) ఆపరేషన్ చేశారట. నమితకు మరో గ్లామర్ హీరోయిన్ శ్రియ నడుమంటే చాలా ఈర్ష్య అట. తన నడుము కూడా సన్న జాజితీగలా ఈ ఆపరేషన్‌తో అయ్యిందన్న ఆనందానుభూతిలో నమిత వుంది. నమిత మాంసాహారి కూడా కాదు. మరి ఇంతగా నడుము ముడతలు ఎందుకొచ్చాయబ్బా?

చక్కబడని రమ్య కాపురం

హీరోయిన్ ఛార్మి దర్శకుడు కృష్ణవంశీ మంచి స్నేహితులుగా మెలుగుతున్న విషయం అందరికీ తెలుసు. అయితే వీరి స్నేహం హద్దులు దాటుతోందన్న వాదనలు విన వస్తున్నాయి. ఈ వాదనలను బలపరుస్తూ వీరిద్దరూ ఎదురెదురు ఫ్లాట్స్‌లో వుంటున్నారట. కృష్ణవంశీకి ఆయన భార్య, నటి రమ్యకృష్ణకు మధ్య చిన్న వివాదాలు తలెత్తటం కారణంగా వీరిద్దరి మధ్య సత్సంబంధాలు లేవని అందుకే కృష్ణవంశీ, ఛార్మిపై దృష్టి సారిస్తున్నాడంటున్నారు. రమ్యకృష్ణ కూడా తమ కాపురం కుదుటపడే చర్యలేవీ తీసుకోవడం లేదు. దీంతో ఛార్మి రెచ్చిపోతోంది.



నికితకు జ్ఞానోదయం



హాయ్ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలుకరించిన హీరోయిన్ నికితకు ఏడుపే మిగిలింది. కెరీర్‌పై ఎన్నో ఆశలు పెట్టుకొన్న ఈ భామకు అడుగడుగునా అవాంతరాలే ఎదురయ్యాయి. ఏమాత్రం మంచి పాత్రలు లభించలేదు. ఒక వేళ మంచి క్యారక్టర్ అనిపించినప్పుడు ఆ సినిమా బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టి నికిత కెరీర్ నట్టేట ముంచింది. వీటన్నింటిపై ఆలోచిస్తూ కూర్చొంటే లాభం లేదని భావించిన నికితకు జ్ఞానోదయమయ్యింది. నటనే కాదు... గ్లామర్ ముఖ్యం. ఎటువంటి పాత్రలైనా పోషిస్తా. ఐటమ్ పాటలైనా 'సై' అంటోంది. మరి ఇంత లేటుగా అవకాశాలు వస్తాయా?

త్రిష తలబిరుసుతనం!



తెలుగు, తమిళ చిత్రాల్లో బిజీగా వున్న త్రిషను ఈ మధ్య పరిశ్రమలోని ఆమె అభిమానులు కలసి హీరోయిన్ అనుష్కను తెలుగులో అందరూ శృంగారదేవత అంటున్నారని జాగ్రత్త పడమని చెప్పారట. అంతే ఈ వ్యాఖ్యలను త్రిష భరించలేక పోయింది. వెంటనే తెలుగు వాళ్ల టేస్ట్ అంతే. చింతకాయ పచ్చడి చప్పరించేవారే. అనుష్క శృంగార దేవతా? నవ్విపోతారు. వీళ్ల బోడి టేస్ట్ ఎవడిక్కావాలి. నా అభిమానులెప్పుడో నన్ను దక్షిణాది సినీ పరిశ్రమలో శృంగార దేవతగా అభివర్ణించారు. నేను ఈ పరిశ్రమలో వున్నంత వరకు నేనే దక్షిణాదిలో శృంగార దేవతనంటూ అనుష్క ఒంటిపై మచ్చలను ప్రస్తావిస్తూ పక పక నవ్విందట. తన గూర్చి చెప్పుకోవచ్చు. ఇతరులను త్రిష విమర్శించడమేమిటి?

ప్రేములా... పిల్లి పిల్లలా?



ముచ్చటగా ముగ్గురితో ప్రేమ కథలు నడిపిన అమృతా అరోరా మళ్లీ మరో ప్రేమికుడితో బిజీ అయ్యింది. ఈ లవ్‌అఫైర్లతోనే ఆమె నిత్యం వార్తలలో వుంటుంది. మొదట అస్మిత్ పటేల్‌తో ప్రేమ ద్వారా అమృతా అందరి నోళ్లలో నానింది. ఆ ప్రేమకు తెరపడిన తర్వాత ఈసారి ఉపేన్ పటేల్‌తో ప్రేమలో పడింది. ఏమయ్యిందో ఏమో ఇద్దరూ హఠాత్తుగా దూరమయ్యారు. ఆ తర్వాత బ్రిటన్‌కు చెందిన ఉస్మాన్ అఫ్జల్‌తో ప్రేమాయణం మొదలు పెట్టింది అమృతా. ఇప్పుడు అతన్ని వదిలేసింది. ముంబాయిలో పెద్ద వ్యాపారవేత్త షకీల్‌లధక్‌తో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుంది. అమృతా అరోరా ఈ మధ్య ఒక సినిమా షూటింగ్ నిమిత్తం యూఎస్ వెళ్లింది. ఆమె వెనుక విమానం ఎక్కాడు షకీల్. ఇక ఈ సినిమా షూటింగ్ సాగుతుందంటారా?



అష్టా - చమ్మా పరవాలేదు!

అల్లూరు రహీం

స్క్రీన్‌ప్లే సినిమాకు ప్రాణం. ఇది బాగుంటే సినిమాను హాయిగా చూసేయవచ్చు. ఇటువంటి చిత్రమే ఇంద్రగంటి మోహన్ కృష్ణ కథ, స్క్రీన్‌ప్లే, మాటలతోపాటు దర్శకత్వ బాధ్యతలు నెరపిన అష్టాచమ్మా. ఈ సినిమాలో పెద్ద కథేమీ లేదు. కేవలం తొమ్మిది పాత్రలు వెండి తెరపై కదలుతుంటాయి. కాని ఆ పాత్రలు సృష్టించే తుళ్లింతకు ప్రేక్షకుల మనసు సేద తీరుతుంది. ఈ చిత్రంలో అసభ్యత, అశ్లీలకర సన్నివేశాలు లేవు. అష్టాచమ్మా సినిమా యావత్తు హీరో మహేష్‌బాబు పేరు చుట్టూ తిరుగుతుంది. ఈ క్రమంలో ఈ చిత్రంలో హీరోయిన్ స్వాతి ఆమె చేతిపై హీరో పేరు పచ్చబొట్టు పొడిపించుకోవడం, మహేష్‌బాబుకు పెళ్లి కాగానే పలువురు అమ్మాయిలు బాధపడే తీరు చిత్రీకరణ తమాషాగా వుంది. టీవీ యాంకర్ ఝాన్సీ కాంబినేషన్‌లోని సన్నివేశాలు నవ్వులు రువ్విస్తాయి. మోహన్‌కృష్ణ ఈ చిత్రంలో ప్రతి మాటను సందర్భోచితంగా వ్రాయబట్టి అని పేలాయి. నా కళ్లు నన్ను చాలాసార్లు ముంచాయి; ప్రేమ... పిచ్చి ఒక్కటే. అదేం లేదు అంటే చాలావున్నట్లు, ఇంకేం నామకరణం... శంకరాభరణం. 19ఏళ్ల పడుచుపిల్లకు వచ్చే వగటికలలు తెలియదా? ఈ కోవలోనివే. ఈ చిత్రంలో ఏకైక లోపం పాటలు సరిగ్గా కుదరకపోవడం. పాటలు బాగుంటే ఈ చిత్రం ఇంకా బాగా ఆడేది. నమ్మాలో లేదో, హలో పిలిచి, ఆడించి... అష్టాచమ్మా చరణాలతో సాగే పాటలకు సిరివెన్నెల సీతారామశాస్త్రి మంచి సాహిత్యమైతే ఇచ్చారు కానీ సంగీత దర్శకుడు కళ్యాణ్ మాలిక్ వాటికి అనుగుణంగా రసరమ్య బాణీ లివ్వలేకపోయాడు. పి.జి. విందా కెమెరా పల్లెటూరి అందాలను చక్కగా ఆవిష్కరించింది. తార, నోబుల్ మాస్టార్లు కూర్చిన నృత్యాల్లో కొత్తదనం కరువయ్యింది.

మాటివిలో కలర్స్ కార్యక్రమం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన స్వాతి, ఈ చిత్రంలో హీరోయిన్. కాస్త పొడవుంటే స్వాతి పరిశ్రమలో మంచి హీరోయిన్ అయ్యేది. అష్టాచమ్మాలో తన పాత్రను ఆమె చక్కగా పోషించింది. టివి నటి భార్గవి ఈ చిత్రంలో రెండవ హీరోయిన్‌గా రాణించింది. ఈ చిత్రంలో హీరోలు నాని, శ్రీనివాస్ ఇద్దరూ కొత్తవారే అయినా తమ పాత్రలను పాత వాళ్ల మాదిరే పోషించారు. మందిరదేవిగా టివియాంకర్ ఝాన్సీ అదరగొడితే హేమ, తనికెళ్ల భరణి పోషించిన పాత్రల్లో తామేమి తక్కువకాదని చాటారు.

చిత్ర కథలోనికి వెళ్తే తల్లిదండ్రులు చనిపోయిన లావణ్య (స్వాతి)ని ఆమె పిన్ని మందిరాదేవి (ఝాన్సీ) పెంచిపెద్ద చేస్తుంది. లావణ్యకు హీరో మహేష్‌బాబు అంటే ప్రాణం. అతడినే పెళ్లి చేసుకోవాలనుకొంటుంది. మహేష్ బాబుకు పెళ్లయ్యిందని తెలిసి కుమిలిపోతుంది. లావణ్యను డబ్బున్న ఎన్‌ఆర్‌ఐ కిచ్చి పెళ్లి చేస్తే ఆమె జీవితం బాగుపడుతుందని భావిస్తుంది మందిరాదేవి. ఈ దశలో వారి ఇంటి ప్రక్క నుండే ఆనంద్ (శ్రీనివాస్) ఆమెకు మహేష్‌బాబు పేరుండే వరుడ్ని చూసే వేటలో పడతాడు. ఓ పబ్‌లో మహేష్‌బాబు (నాని) తారసపడతాడు. అతి కష్టం మీద మహేష్ బాబు పేరున్న యువకుడితో స్నేహం చేయను లావణ్య ఒప్పుకొంటుంది. ఈ క్రమంలో అతనితో పీకల్లోతు ప్రేమలో కూరకపోతుంది. వాస్తవానికి మహేష్‌బాబు అసలు పేరు రాంబాబు. అతను కుగ్రామం లక్కవరంలో తనకున్న పెద్ద మనిషి ఇమేజ్‌ను పోగొట్టుకోను హైదరాబాద్ వచ్చి పేరు మార్చుకొంటాడు. ఈ విషయం ఒక రోజు తాగి మహేష్‌బాబు పర్సు పోగొట్టుకోగా ఆనంద్ తెలుసుకొంటాడు. మందిరాదేవి అడిగిన ప్రశ్నలకు సమాధానం సరిగ్గా చెప్పక పోయే సరికి మహేష్‌బాబు, లావణ్య పెళ్లి చేయను ఆమె ఒప్పుకోదు. ఇంతలో ఆనంద్, లక్కవరం వెళ్లి మహేష్‌బాబు చెల్లెలు వరలక్ష్మి (భార్గవి)ని తొలిపరిచయంలోనే ప్రేమించేస్తాడు. ఇది తెలుసుకొని గ్రామానికి వెళ్లిన మహేష్‌బాబు వెనుకనే లావణ్య లక్కవరం వెళ్తుంది. అక్కడే మహేష్ బాబు పేరు రాంబాబు అని తెలుసుకొని నానాయాగీ చేస్తుంది. లావణ్యను వెతుక్కొంటూ లక్కవరం వచ్చే మందిరా దేవికి అమ్మాజీ (హేమ) తారసపడుతుంది. పూర్వాశ్రమంలో అమ్మాజీ తన స్నేహితురాలు అమృత ఇంట్లో వారి బిడ్డ బాగోగులు చూస్తూ పారిపోతుంది. లక్కవరంలో గ్రామ పెద్దకు దొరికిన రాంబాబు అసలు పేరు మహేష్‌బాబు అని అమృత వచ్చి చెప్పడంతో అష్టాచమ్మా ఆట అయిపోతుంది. కుటుంబ సమేతంగా అష్టాచమ్మాకు వెళ్లొచ్చు.

- సోని డివిడి ప్లేయర్స్
- సీట్ కవర్స్
- సెంట్రల్ లాకింగ్
- ఫిల్మ్స్ మరియు ఇతర షో ఐటమ్స్



PIT STOP
ULTIMATE IN CAR ACCESSORIES
Beside A.C. Subba Reddy Stadium, Nellore - 524 004. Ph: 6450789, 2301919

ఎన్నో పోరాటాలలో తరిఫేలిన యోధుడు అనంతరామయ్య!



నెల్లూరు టౌన్‌హాల్‌లో అనంతరామయ్య దంపతులను సన్మానిస్తున్న చిరంజీవి అభిమానులు.

నెల్లూరులో సీనియర్ న్యాయవాది వేములపాటి అనంతరామయ్య చదువుకొనే రోజుల నుంచి విలక్షణునిగా వాసికెక్కారు. ఆదర్శంగా పెళ్లి చేసుకోవడంతో మొదలుపెట్టి ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించిన సమరశీలి, శాంతియోధుడాయన.

సనాతన సాంప్రదాయాలను ప్రశ్నవిద్ధి తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాలను మనసా వాచాకర్మణా ఆచరిస్తూ నిఖార్సయిన కమ్యూనిస్టుగా గుర్తింపు తెచ్చుకొన్న వ్యక్తి, ప్రఖ్యాత న్యాయవాది వేముల పాటి అనంతరామయ్య. ఒకనైవు వామ పక్ష ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూనే మరోవైపు శాంతిదూతగా ప్రపంచవ్యాప్తంగా పలు అంతర్జాతీయ శాంతి సమావేశాలకు హాజరై అక్కడ వేదికల పైనుంచి ప్రపంచంలో శాంతి నెలకొల్పాల్సిన అవసరాన్ని తన ప్రసంగాల ద్వారా చాటిచెప్పిన అరుదైన వ్యక్తి అనంతరామయ్య. విద్యార్థి దశలోనే కమ్యూనిజం పట్ల ఆకర్షితుడై తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాలను మనసా వాచాకర్మణా ఆచరిస్తూ నిఖార్సయిన కమ్యూనిస్టుగా గుర్తింపు తెచ్చుకొన్న నిబద్ధతకు నిదర్శనం. ఆయన జీవితాన్ని కమ్యూనిస్టు పార్టీతోనూ, ప్రపంచ శాంతి ఉద్యమంతోనూ పెనవేసుకొన్నాడంటే ఎంతగా వాటిపై తనదైన ముద్ర వేశారో అర్థం చేసుకోవచ్చు.

పెద్దలను ధిక్కరించి పెళ్లి

ఆచార వ్యవహారాలను తుచ తప్పకుండా పాటించే ఉన్నత బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా మూఢ నమ్మకాలు, మత విశ్వాసాలకు దూరంగా ఫక్తు వామపక్షవాదిగా జీవితాన్ని ఆరంభించిన వ్యక్తి వేములపాటి. జీవితంలో ఎంతో గొప్పగా భావించే వివాహాన్ని సైతం కుటుంబ ఆచారాలను, పెద్దలను ధిక్కరించి సన్నిహిత మిత్రులు, పార్టీలోని సహచరుల నడుమ కమ్యూనిస్టు పద్ధతిలో చేసుకొని సమాజంలో ఆదర్శంగా నిలచి, పదుగురికి ఆదర్శప్రాయమయ్యాడు. సమాజంలోని మూఢ నమ్మకాలపై ప్రజలకు కనువిప్పు కలిగేలా అమావాస్య, ఆదివారం నాడు అర్ధాంగిగా కామేశ్వరిని వివాహమాడి 7వ తేదీ నెల్లూరు టౌన్‌హాల్‌లో అరవై వసంతాల వివాహ వేడుకలను పూర్తి చేసుకొన్న పరిపూర్ణ జీవి అనంత రామయ్య

బాల్యవివాహ ఉపన్యాసం మార్చేసింది

కొండాపురం మండలం ఆది మూర్తిపురం గ్రామంలో వేములపాటి సుబ్బరాయుడు, లక్ష్మీనరసమ్మల కడుపున పుట్టిన అనంతరామయ్య విద్యాభ్యాసం పలుచోట్ల సాగింది. ప్రాథమిక విద్య ఆదిమూర్తిపురం, కుడుములదిన్నె పాడు గ్రామాలలోను, హైస్కూలు విద్య కడపజిల్లా ప్రొద్దుటూరు, నెల్లూరు సిఎఎం, కావలి బోర్డు స్కూలులో చదివారు.



ప్రొద్దుటూరులో తాము విరాళమందించిన అరబిందో ఇంటిగ్రల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్న అనంతరామయ్య సతీమణి కామేశ్వరమ్మ.

విద్యార్థిగా వుండగానే ఎస్‌ఎస్ బాల్యవివాహ కావలి వర్గ విప్లవం, రైతు లిజం గురించి చేసిన ప్రసంగం పట్ల ఆకర్షితుడై కమ్యూనిజం గురించి చదివి తెలుసుకొని కమ్యూనిస్టు సిద్ధాంతాలను బోధిస్తున పట్టడంటే దిరుప్రాయంలోనే ఆయనపై బాల్యవివాహ ప్రసంగం ఎంతగా ప్రభావితం చేసింది

తరువ 14వ పేజీలో

వెంకటగిరి పోలేరమ్మ జాతర

రాష్ట్రవ్యాప్తంగా జరిగే గ్రామశక్తి దేవతల జాతరలో జిల్లాలోని వెంకటగిరిలో జరిగే పోలేరమ్మ జాతరకు ఒక ప్రత్యేకత వుంది. ఈ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వెంకటగిరీయులతో పాటు నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. కుల, మతాలకు అతీతంగా గ్రామశక్తిని భక్తితో పూజించే ఈ జాతర 1774 సంవత్సరం నుంచి జరుగుతున్నట్లు ఆధారాలున్నాయి. ప్రతి సంవత్సరం వినాయక చవితి తర్వాత వచ్చే మూడవ బుధవారం జాతర జరుగుతుంది. పండుగ వెళ్లాక తొలి బుధవారం మొదటి చాటింపు, రెండవ బుధవారం రెండవ చాటింపు, మూడవ బుధవారం పురప్రజలకు గ్రామశక్తి పోలేరమ్మ దర్శనం జరుగుతుంది.



పోలేరమ్మను ఆమె పుట్టిల్లుగా చెప్పే కుమ్మరి కులస్తుల ఇంట్లో బంకమట్టితో ప్రతి ఏడాది చేస్తారు. ఆమె పుట్టిల్లు నుంచి అత్తవారిల్లుగా భావించే జీనుగుల వారి వీధిలో అమ్మవారిని తెచ్చి నిలుపుతారు. గాలి గంగులు వచ్చి అమ్మవారికి కళ్లు, దిష్టిచుక్క పెట్టి ప్రత్యేక రథంపై బజారువీధిలోని పోలేరమ్మ గుడి వద్ద భక్తుల దర్శనార్థం వుంచుతారు.

పోలేరమ్మను జీనుగుల వారి వీధి నుంచి గుడి వద్దకు తీసుకొచ్చే సమయంలో వేల సంఖ్యలో పొట్టేళ్లు, మేకపోతులు, కోళ్లు బలిస్తారు. అమ్మవారిని కైవల్యానదిలో నిమజ్జనం చేసేందుకు తీసుకెళ్లే ముందు దున్నపోతును బలిస్తారు. ఈ దున్నపోతు రక్తాన్ని అన్నంలో కలిపి గ్రామ సరిహద్దుల్లో చల్లుతారు. ఈ అన్నాన్ని పొలి అంటారు. దీన్ని చల్లే వ్యక్తిని ప్రత్యేక గౌరవంతో గ్రామస్తులు చూస్తారు. ఈ విధంగా చల్లడం వల్ల గ్రామం సుభిక్షంగా వుంటుందని చెబుతారు. నిమజ్జనం చేసే సమయంలో అమ్మవారిని తిట్టడం వింతగా తోస్తుంది. 1919 నుంచి గ్రామశక్తి పోలేరమ్మ జాతరను వెంకటగిరి రాజవం శీకులు ఘనంగా జరిపిస్తున్నారు. జాతర మొదటి చాటింపు రోజు నుండి పట్టణంలోని ఏ ఇంటిలోనూ శుభ కార్యాలు జరుపరు. జాతర అయిపోయాకే శుభ కార్యాలు చేయడం ప్రారంభిస్తారు. వెంకటగిరి పోలేరమ్మ దేవస్థానాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ 1992లో స్వాధీనం చేసుకొంది. అప్పటి నుంచి వీరు జాతర జరుపుతున్నా రాజవంశస్తులు జాతర జరిపేటప్పుడు మాత్రమే పోలేరమ్మ ముఖం కళకళలాడేదని గ్రామస్తులు చెబుతుంటారు.

జనగిరిగా వెంకటగిరి

పోలేరమ్మ జాతర ఈ యేడాది 17, 18 తేదీలలో జరుగుతుంది. ఈ రోజుల్లో వెంకటగిరి జనగిరిగా మారిపోతుంది. దూరప్రాంతాల నుంచి వచ్చే వెంకటగిరీయులు, వారి బంధువులతో కిటకిటలాడిపోతుంది. మటన్, చికెన్ భోజనం, నాటుసారా, మద్యం అమ్మకాలు లక్షల్లో జరుగుతాయి.

కోరికలు తీర్చే కల్పవల్లి!

వెంకటగిరి పోలేరమ్మకు చెయ్యెత్తి దండం పెట్టి మనసులో కోరిక కోరుకొంటే మరుసటి ఏడాది నెరవేరడం ఖాయం. దీనికిగాను ప్రతిఫలం అమ్మవారికి చెల్లించేది ఒక కోడి తలనే. మతాలకు అతీతంగా వెంకటగిరీయులంతా పోలేరమ్మను కొలుస్తారు. అదే వెంకటగిరి జాతర ప్రత్యేకత.

విలక్షణ బోధనతో జాతీయ అవార్డు

నాయుడుపేట ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ ఘనత!



రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ నుంచి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డునందుకొంటున్న నాగరాజు.

గురువు దైవంతో సమానం. తల్లిదండ్రుల తర్వాత గురువుకే అగ్రాసనం వేశారు. సమాజంలో మార్పు రావాలన్నా, విద్యార్థులు క్రమశిక్షణ, మంచి నడవడికను అలవరచుకోవాలన్నా గురువు వల్లనే సాధ్యమవుతుంది. అలాంటి ఉత్తమ విలువలు కల్గిన ఉపాధ్యాయుడే నాయుడుపేట శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులు ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్‌గా పనిచేస్తున్న నెల్లూరు పల్లి నాగరాజు. విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలో వినూత్న ప్రయోగాలు చేస్తూ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఆయన సెప్టెంబరు 5వ తేదీన ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతులమీదుగా అవార్డును అందుకొన్నారు.

తనకు చదువు నేర్పించిన గురువు జనార్దన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన నాగరాజు 1989లో నాయుడుపేట మండలంలోని ఈదూరు ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుంచి మామూలుగా చెప్పే చదువు కాకుండా పిల్లలను ఆకట్టుకొనేలా ఆటపాటలతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో ఎన్నెన్నో ప్రయోగాలు చేసి సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నారు.

పిల్లలు భయపడకుండా బడికి వచ్చి పాఠాలు నేర్చుకొనేందుకు "మల్టీ పర్పస్ మ్యాగ్నటిక్ బోర్డు"ను తన ఆలోచనలకు అనుగుణంగా తయారు చేశాడు. దీనిని ఉపయోగించి వలక, బలపం లేకుండానే చిన్నారులు అక్షరాలు, అంకెలు, పదాలు సులభంగా నేర్చుకొనే సదుపాయం వుంది. టీచర్‌గా చేరినప్పటి నుంచి ఏదో సాధించాలన్న తపన నాగరాజు మాస్టర్‌ను సైన్స్‌ఫేర్‌లలో ప్రథమునిగా నిలిపింది. 1998లో జరిగిన జిల్లా సైన్స్ ఫేర్‌లో వాతావరణ కాలుష్యం అనే అంశంపై చేసిన ప్రదర్శనకు జిల్లాలో ఫస్ట్ ప్రైజ్ వచ్చింది. అదే సంవత్సరం గుడివాడలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమస్థానం లభించింది. 2005లో గూడూరులో జరిగిన జిల్లాస్థాయి, కడపలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లలో టీచర్స్, టీచింగ్, ఎయిడ్స్ అంశంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. పాండిచ్చేరిలో 2006లో సౌత్ ఇండియా సైన్స్‌ఫేర్‌లో బెల్ ఇండస్ట్రియల్ అవార్డు అందుకొన్నారు. సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాలు ప్రారంభం కాకముందే గుణాత్మక విద్యను పిల్లలకు అందించేందుకు ఎంతో తపనపడేవారు. నాగరాజు చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం 2006లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును ప్రకటించింది.

ఆకాశ వీరయ్య టీచర్ తనకు స్ఫూర్తి అని వినమ్రంగా చెప్పే ఈ టీచర్‌ని చూసైనా బడికి ఎగనామం పెట్టే అయ్యోర్లు మారితే బాగుండు.

ప్రజారాజ్యం

4వ పేజీ కొరవ

మంత్రి దగ్గర పలుకుబడి వుంది కాబట్టి, వారితో పేచీ పెట్టుకొంటే లేనిపోని తలనొప్పులు వస్తాయన్న స్వార్థంతో ఒక అదపదుమపై జరుగుతున్న అఘాయిత్యాలను మౌనంగా సహించారు. నపుంసకుల వలె ప్రవర్తించారు.

ఈ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగినందువల్ల మేయర్‌కు మరిన్ని అవమానాలు మాత్రమే మిగులుతాయన్నది వాస్తవం. అందువల్ల ఆమె ప్రజారాజ్యంలో చేరాలన్న నిర్ణయం తీసుకొన్నట్లున్నారు. ఆమె నిర్ణయానికి నెల్లూరు ప్రజలలో అనూహిత స్వాగతం ఎదురుకావడం విశేషం. సాధారణ జనం కూడా మంచి పని చేసిందని మెచ్చుకొంటున్నారే తప్ప, పార్టీ మారారని నిందించడం లేదు.

మేయర్ చేరికతో నెల్లూరు జిల్లాలోనే ఒక్కసారిగా ప్రజారాజ్యం స్థాయి పెరిగిపోయింది. ఇంత పెద్ద పదవిలో వున్న మహిళ వారి పార్టీలోకి రావడం ఇదే ప్రథమం కావడం అందుకు కారణం.

మేయర్‌తో పాటుగా, దగదర్తి మండలానికి చెందిన తాళ్లూరి బలరామయ్య నాయుడు కూడా చిరు పార్టీ తీర్థం సేవించారు. దగదర్తి మండలంలో అనాదిగా కాంగ్రెస్ పెద్దగా వున్న జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు తాళ్లూరి రమణయ్య నాయుడికి సోదరుడాయన. కాంట్రాక్టర్‌గా మంచి స్థితివరుడు. అల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ వాదులకు సహాయ సహకారాలు అందజేస్తూ ఇంతకాలం తెరవెనుక వుండినాడు. ఇపుడు అల్లూరు నియోజకవర్గం రద్దయి పోయి, దగదర్తి మండలం కావలిలో కల్సింది. అక్కడ చిరు పార్టీలో ఏదైనా అవకాశం వస్తే పోటీ చేయాలన్న ఉద్దేశం వున్నట్లుంది ఆయనకు.

విద్యార్థి నాయకుడిగా నెల్లూరు జిల్లాలోనే పేరు సంపాదించి, సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఒకసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయి, ఆ తర్వాత కాలం కల్సి రాక తెరమరుగైపోయిన కోటంరెడ్డి విజయకుమార్‌రెడ్డి కూడా ప్రజారాజ్యంలో చేరాడు. ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎదురు దెబ్బలు తిన్నా కాంగ్రెస్‌ను వదలకుండా ఇన్నేళ్లు కొనసాగినవాడు విజయకుమార్‌రెడ్డి.

వీరు కాక, తెలుగుదేశం కాంగ్రెస్‌ల నుంచి మరికొందరు ముఖ్యులు కూడా ప్రజారాజ్యంలో చేరడానికి సన్నాహాలు పూర్తి చేసుకొన్నట్లు వినికిడి. ఆ జాబితాలో ఒకరిద్దరు జిల్లాస్థాయి నేతలు కూడా వున్నారని వినికిడి. ఒకటి రెండు వారాలలోనే వారి ప్రవేశం జరిగి పోవచ్చునని చెప్పున్నారు.

అయితే జిల్లా నుంచి తతిమా రెండు పార్టీ పలికే ప్రజారాజ్యంలో కూడా రెడ్లు, కమ్మ నాయకులు తప్ప బిసి కులాల వారు రావడం లేదనే అభిప్రాయం ఒకటి వుంది. ఆ పార్టీ నేతలలో కూడా ఆ చర్చ జరిగినట్లు వినికిడి. అయితే కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఆ రెండు కులాల వారికి తప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయిలో పోటీ పడడానికి మరే కులానికి అవకాశం ఇవ్వలేదు. రిజర్వేషన్ వసతి వున్న పంచాయతీలు, జడ్పీటిసిలలో తప్ప ఇంకెక్కడా వారికి టిక్కెట్లు ఇవ్వలేదు. అందువల్ల జిల్లాలో తతిమా కులాల నుంచి పేరున్న వ్యక్తులంటూ ఎవరూ కనిపించడం లేదు. ఇపుడు ప్రజా రాజ్యం అటువంటి అవకాశాలిస్తే అందుకోవడానికి చాలా మంది బిసి నేతలు సిద్ధంగా వున్నారు. కాంగ్రెస్‌లో చెప్పుకోతగిన బిసి నేతగా గుర్తింపుబడిన వంకి పెంచలయ్య ఇపుటికే ప్రజారాజ్యం పంచన చేరిపోయాడు. రాజకీయంగా పేరు లేకపోయినా, ఆర్థికంగా స్థితి కల్గిన గిలకా నరేంద్ర యాదవ్ వంటి వారు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. అటువంటి వారికి అవకాశం ఇస్తే నెల్లూరు జిల్లాలో బిసిలు లేరన్న అసంతృప్తి తీరుతుంది.

అనంతరామయ్య

13వ పేజీ కొరవ

అర్థం చేసుకోవచ్చు. ఆమంచర్ల గంగాధరరావు అనే మిత్రుడు, న్యాయవాదితో కలసి మార్క్సిస్టు సాహిత్యాన్ని కమ్యూనిస్టు మేనిఫెస్టోను అధ్యయనం చేయడం ద్వారా మరింతగా కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడయ్యాడు. చిరుప్రాయంలో వామపక్ష భావాలపై ఆకర్షణ కల్గడమే తర్వాత తర్వాత పలు ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించడం, ప్రపంచశాంతి ఉద్యమాలలో పనిచేసేందుకు దోహదం చేశాయి.

బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పలు ఉద్యమాలలో పాల్గొన్న అనంతరామయ్య ఫిఫ్త్‌ఫారం, సిక్స్త్ ఫారం చదివే సమయంలోనే కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొంటున్నారని పాఠశాల నుంచి సస్పెండ్ చేశారు. విఆర్‌సిలో ఇంటర్ చదివిన తర్వాత మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో చదివినా కమ్యూనిస్టుల కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనడం వల్ల కళాశాల యాజమాన్యం కాలేజి నుంచి తొలగించింది. అయితే మద్రాస్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మాత్రం అనంతరామయ్య పనితీరును గుర్తించి లెనిన్ బోర్డు ఆఫ్ ఆనర్ ఇచ్చి గౌరవించింది. పూనాలో న్యాయశాస్త్రం చదివిన తర్వాత న్యాయవాది వృత్తిని నెల్లూరులో చేపట్టి అనతి కాలంలోనే ప్రముఖ లాయర్‌గా పేరు ప్రఖ్యాతులు గడించారాయన.

పలు ఉద్యమాలకు పురుడు పోశారు

న్యాయవాదిగా కొనసాగుతూనే మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు, జట్కాబండి కార్మికులు, విద్యార్థులు, యజమానులతో కలసి ప్రజాసంఘాలలో పనిచేయడం ద్వారా పౌర జీవితం ప్రారంభమైంది. స్కిల్‌గేమ్స్ పేరుతో నెల్లూరులో నిర్వహింపబడుతుండిన అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడం, స్వతంత్ర పార్కు స్థలాన్ని భూకబ్జాదారుల నుంచి కాపాడడం, నెల్లూరు మునిసిపల్ కార్మికుల సమ్మెను సమర్థవంతంగా నడిపి విజయం సాధించడం అనంతరామయ్య పోరాట పటిమకు నిదర్శనాలు. 1949లో ప్రభుత్వ చర్యల కారణంగా రాజమండ్రిలో జైలు జీవితాన్ని గడిపారు. పూనాలో లా చదివేటప్పుడే మోహన కుమార మంగళం, బాల్లీవాలా, రణదివే, అజయ్‌ఘోష్, సుందరయ్య లాంటి మహనీయుల పరిచయాలు ఏర్పడ్డాయి.

కమ్యూనిస్టుల్లోనూ కుల రాజకీయాలా?

కులం కంటే వ్యక్తి యొక్క సిద్ధాంతం, ఆచరణ, క్రమశిక్షణ ముఖ్యమని నమ్మే అనంతరామయ్య కమ్యూనిస్టు పార్టీలోను కుల రాజకీయాలు చోటు చేసుకోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సుందరయ్యను ఆదర్శంగా తీసుకొన్న ఆయన సమాజంలో అసమానతలు తొలగించేందుకు, హిందూ ముస్లింల మధ్య ఐక్యత నెలకొల్పేందుకు ఎంతో కృషి చేశారు. 2000 సంవత్సరంలో అంతర్జాతీయ శాంతి మహాసభలకు క్యూబాకు వెళ్లి కమ్యూనిస్ట్ కొదమసింహం ఫెడరల్ క్యాస్ట్రోను ప్రత్యక్షంగా చూడటమే మరపురాని సంఘటనగా చెప్పుకొంటారు. 60 సంవత్సరాలు ప్రజాసేవలో వున్న అనంతరామయ్యకు కమ్యూనిస్టు పార్టీలో నేటితరానికి తన గురించి తెలియకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరులో తాను చదివిన స్కూలుకు; నెల్లూరులో జరిగే త్యాగరాజ ఉత్సవాలకు పెద్ద మొత్తంలో ఫిరాళాన్ని అందజేసిన ఆయన శాంతి సామరస్యాలు నెలకొల్పేందుకు 87 సంవత్సరాల వయస్సులోనూ తపన పడుతున్నారు.

బియ్యం

6వ పేజీ కొరవ

పలు ప్రాంతాల్లో అతిసార ప్రబలి పలువురు అస్వస్థతకు గురౌతున్నారు. మండలంలోని మారెంరెడ్డిపల్లి పంచాయితీలో ఒక్కరోజులో 20మందికి పైగా గ్రామస్థులు అతిసారకు గురైయ్యారు. సీతారామపురం, ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రులు అతిసార రోగులతో కిటకిటలాడుతున్నాయి. వ్యాధి రోజురోజుకు ప్రబలుతున్నా వైద్యాధికారులు తగిన చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్యంలోపించి మురుగు నీరు సరఫరా అవుతున్నా పట్టించుకొనే వారే లేరని బాధితులు వాపోతున్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ

5వ పేజీ కొరవ

వెళ్లే రోగులు సంఖ్య రోజు రోజుకు గణనీయంగా పెరుగుతుంది. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య చికిత్సలు చేసేందుకు తగినంత మంది వైద్యులు, వార్డులు లేకపోవడం వల్ల తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు రోగులు. చిన్నపాటి శస్త్రచికిత్సకు వేలాది రూపాయలు ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి కార్పొరేట్ ఆసుపత్రుల నిర్వాహకులు గుంజుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆసుపత్రులలో శస్త్రచికిత్సలు చేయించుకొంటే రోగికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చాలి. రోగికి రెండు పూటలా భోజనం, ఉదయం అల్పాహారం, ప్రత్యేక వార్డు, డిశ్చార్జి అనంతరం స్వగ్రామానికి వెళ్లేందుకు బస్సు ఛార్జీలు చెల్లించాలన్న నిబంధన వుంది. పై విషయాలేమీ రోగికి తెలియపరచకుండా మిన్నకుండి పోతున్నారు నిర్వాహకులు. స్త్రీల గర్భకోశ వ్యాధులకు సంబంధించి శస్త్రచికిత్సలు చేయించుకొంటే సాధారణ ఆసుపత్రులలో 5 వేల నుంచి 7 వేల రూపాయలు అన్ని ఫీజులతో కలిపి వసూలు చేస్తుంటారు. అదే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇదే శస్త్రచికిత్సలు చేయించుకొంటే గుర్తింపు పొందిన ఆసుపత్రులు 15 వేల నుంది 20 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నాయి.

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పరిస సమయంలో ఖైర్యం అందక ఈ ఆరు నెలల్లో జిల్లాలో ఐదు మంది మృతి చెందారు. రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా మంత్రులు, ఇతర శాసనసభ్యులు మాత్రం ఆరోగ్యశ్రీ పథకం పేదలపాలిట వరమని ప్రకటనలు గుప్పిస్తుంటారు. వీరి ప్రకటనలకు ఆసుపత్రులలో రోగులు చెబుతున్న మాటలకు పొంతన కుదరడం లేదు. అసలు ఏ రోజు కూడా మంత్రులు గానీ, శాసనసభ్యులు గాని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్సపొందుతున్న రోగులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకోలేదు. కేవలం వీరు పత్రికా ప్రకటనలకే పరిమితమై పోతుండడం విశేషంగా చెప్పవచ్చు.

అందలం

9వ పేజీ కొరవ

గతంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఆ సమయంలో కార్యాలయ ఆధునీకరణ పేరుతో కార్యాలయంలో పనిచేసే సీనియర్ అసిస్టెంటు వెంకటేశ్వరరావుకు కాంట్రాక్టు అప్పగించారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి కాంట్రాక్టు పనులు అప్పగించరాదు. ఈ విషయం సంబంధిత అధికారికి తెలిసినా కూడా కమీషన్ల కోసం ఆధునీకరణ పనులు అప్పగించడం జరిగింది.

బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వున్న రమేష్ గతంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం బిసి కార్పొరేషన్‌లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఉదయగిరి ఇందిరమ్మ గృహాల ప్రత్యేకాధికారిగా పని చేస్తూ ఎమ్మీఓ కార్యాలయంలోని మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించారు. ఈమె ఆ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లింది. గత నెలలో జరిగిన జడ్పీ సమావేశంలో ఓ మహిళా జడ్పీటిసి కూడా ఈ అధికారిపై నిండు సభలో ఫిర్యాదు చేసింది. ఇతనిపై విచారణ చేయిస్తానన్న కలెక్టర్ ఈ విషయాన్నే మరిచిపోయారు. పైపెచ్చు ఈయనను ప్రస్తుత పోస్టులో నియమించేందుకు సహకరించారని గుసగుసలు విన్పిస్తున్నాయి. జిల్లా మంత్రి రామనారాయణరెడ్డి కూడా ఈ అధికారులకు బాసట నిలిచారు.

రాజీవ్ స్వగృహ

9వ పేజీ కొరవ

పేట, నరసారావుపేట డ్యాన్సర్లను అరెస్ట్ చేస్తున్నారు. అటువంటిది నెల్లూరు నగరంలో వినాయక చవితిని పురస్కరించుకొని రాజకీయ నాయకుల ప్రోద్భలంతో వివిధ కూడళ్లలో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేశారు. అట్టహాసంగా డెకరేషన్లు చేశారు. ఇది చాలదన్నట్లు ప్రత్యేక పాటకచ్చేరి పెట్టారు. పాటకచ్చేలు గతంలో సంస్కారయుతంగా వుండేవి. ఈ మధ్య అవి గతి తప్పిపోయాయి. పెద్ద మొత్తాలు తీసుకొంటున్న కచ్చేరీల నిర్వాహకులు హైదరాబాద్, పాలకొల్లు, చెన్నైల నుంచి ప్రొఫెషనల్ డ్యాన్సర్లను రప్పించి గాయని, గాయకుల పాటలు పాడుతుంటే అసభ్య నృత్యాలు చేయిస్తున్నారు. పద్మపద్మలో ఈ డ్యాన్సర్ల పలికే కారుకూతలకు యువకులు రెచ్చిపోతున్నారు. దీనిమూలంగా తోపులాటలు, డ్యాన్స్ ప్రోగ్రాంలు ఆగిపోయిన సంఘటనలు నగరంలో గడిచిన వారంలో లెక్కలేనన్ని జరిగాయి.

శాంతిభద్రతలు

11వ పేజీ కొరవ

బడి పెండింగ్‌లో వుంటాయి. ఇటువంటి కేసులు పరిష్కారం కోసం ఎసిబిలను ఆశ్రయిస్తే దాలు రోజుల వ్యవధిలోనే పరిష్కరించేస్తుంటారు. ఆశించిన మేర నగదు, బహుమతులు అందజేస్తే దాలు ఎంతటి కార్యాన్నైనా సాధించగలరు. అవసరమైతే నిజమైన హంతకుడిని ఖబ్జాదారుడిగా చిత్రీకరించి జైలుకు పంపేందుకు సైతం వెనుకాడరు మన పోలీసులు.

అండదండలు

9వ పేజీ కొరవ

మషాణం, నలకలు నిండిన నీటిని చూడకుండా జనం తాగేస్తున్నారు. ఈ క్యాన్లలో వారం రోజులు స్టాక్ వున్న నీటిలో ఫంగస్ కూడా కనపడుతుంది. దీన్ని తెలుసుకోక తాగిన వారికి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. నెల్లూరులో భారత ప్రామాణిక సంస్థ (ఐఎస్ఐ) గుర్తింపు వున్న సంస్థలు క్యాన్లలో నింపుతున్న నీటి నాణ్యతపైనే అనుమానాలున్నాయి. నెల్లూరు నగరంలోని కొళాయిల్లో శుభ్రమైన నీరు సరఫరా చేయడంతోపాటు అక్రమ నీటి వ్యాపారం చేస్తున్న బ్రాండ్ల పనిపట్టాల్సిన బాధ్యత పాలకులు, అధికారులకు లేదా?

ప్రసూతి కేంద్రం

6వ పేజీ కొరవ

కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రిని పిలవాల్సిరావడం గూడూరు మున్సిపాలిటి పెత్తనం చేస్తున్న టిడిపి వారికి ఇష్టం లేదు. రాజకీయాల కారణంగా ఈ భవనం ప్రజలకు వుపయోగపడక పోవడం పట్ల పట్టణ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆగిన నిర్మాణాలు

6వ పేజీ కొరవ

వుంది. మోకాలిలోతు గుంటలు పడి వున్నా ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఈ రోడ్లపై ప్రయాణించే వారు పలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చిందంటే ఈ రోడ్డుపై ప్రయాణం నరకాన్ని తలపిస్తుంది. అందులో కృష్ణాపట్నం పోర్టు ఏర్పడిన తర్వాత నిత్యం వందలాది ఐరన్‌ఓర్ లారీలు ఈ రోడ్డుపైనే ప్రయాణిస్తుండడంతో మరింత ఘోరంగా తయారైంది. దీనికి తోడు దుమ్ము ధూళి పడి నివాసం వుండే ఇళ్లు కొత్తరంగులు సంతరించుకొంటున్నాయి. ఎగసి వస్తున్న దుమ్ము వల్ల ప్రజలు అనారోగ్యం పాలౌతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు నిద్ర మేల్కొని ప్రయాణికుల ఇబ్బందులు గుర్తించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని స్థానికులు కోరుకొంటున్నారు.

ప్రజారాజ్యం పార్టీతో జనం కష్టాలు తీరేనా?

ఎవ్వుడెవ్వుడా అని యావత్ ఆంధ్రదేశం ఎదురుచూస్తుండిన మెగా స్టార్ చిరంజీవి రాజకీయ ప్రవేశం మెగా ప్రభంజనంలా జరిగింది. ఆగస్టు 26వ తేదీ తిరుపతి అవిలాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజాంకిత వేదికపై నుంచి లక్షలాది జన సందోహం నడుమ శ్రీవారి పాదపద్మాల చెంత జరిగిన ఈ సభ ద్వారా చిరంజీవి రాజకీయ పార్టీ పురుడు పోసుకుంది. తన రాజకీయ ఆరంగ్రేటంపై పలువురి అనుమానాలను పటాపంచలు చేస్తూ చిరంజీవి రాజకీయాల్లోకి రావాల్సిన అవసరాన్ని, పేద ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర అభివృద్ధికి అణగారిన వర్గాల ప్రజల కోసం చేపట్టబోయే కార్యక్రమాలను వివరించడంతోపాటు పార్టీ పేరును, జెండాను, అజెండాను రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన అభిమానుల ముందు వుంచారు. సామాజిక న్యాయం అనే నినాదంతో ప్రత్యక్ష రాజకీయాలలోకి అడుగిడిన చిరంజీవి తన ముందున్న లక్ష్యాలు, తను చేపట్టబోయే విధానాలు తదితర అన్ని అంశాలపైనా సుదీర్ఘంగా ఉపన్యసించారు.



పార్టీ ఆవిర్భావ సభలో మాట్లాడుతున్న చిరంజీవి.

రాష్ట్రంలో ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు వుండగా కొత్తగా చిరంజీవి పార్టీ విధానాలు ఏమిటి? ఎజెండా ఏమిటి? పార్టీ గుర్తు, జెండాపై వున్న ఉత్కంఠతకు తెరదించుతూ చిరంజీవి స్పష్టంగా తన ప్రసంగాన్ని ప్రజలకు అర్థమయ్యేలా తెలియజెప్పారు. సొంత ప్రాసలతోపాటు కమ్మరి, కొలిమి... కుమ్మరి, చక్రం అంటూ శ్రీశ్రీ కవితను గుర్తు చేస్తూ ప్రసంగ పాఠాన్ని చదివి వినిపించాడు. అవినీతిని రూపుమాపాలి. రాష్ట్రంలో పెచ్చుమీరిన రాజకీయ అవినీతిని ప్రక్షాళన చేస్తేనే క్రిందిస్థాయి వరకు ఫలాలు అందుతాయి. అందుకే అవినీతిపై యుద్ధం మన ముందున్న కర్తవ్యం అన్నారు.

ప్రత్యేక ఆర్థిక మండళ్ల పేరుతో రాష్ట్రంలోని పచ్చని పొలాలు పారిశ్రామికులకు ఇవ్వడం కరెక్టు కాదు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వం ధర్మకర్తలా వుండాలే కానీ, దళారిలా వ్యవహరించరాదన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలోనే ప్రత్యేక ఆర్థిక మండళ్ల పేరిట భూములను ఇష్టారాజ్యంగా పారిశ్రామికులకు ధారాదత్తం చేస్తున్నారు. పారిశ్రామికీకరణకు మేము వ్యతిరేకులం కాదు. సాగుకు యోగ్యం కాని భూములనే సెజ్‌లకు కట్టబెట్టాలన్నారు.

రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న నక్సలిజం పైన, ఇటీవల తెలంగాణా రాష్ట్ర సమితి నినదిస్తూ ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై మాత్రం చిరంజీవి తన ప్రసంగంలో ఆచితూచి మాట్లాడారు. నక్సలిజం అనేది పేదరికం నుంచి పుట్టిన సమస్య. నలుగురు వ్యక్తులను నియంత్రించడం ద్వారా నక్సలిజం సమస్య పరిష్కారం కాదన్నారు.

పార్టీ పేరు, జెండాపై ఉన్న ఉత్కంఠతకు తెరదించుతూ అభిమానులను ఒకింత ఉద్వేగానికి గురిచేస్తూ సంధ్యా సమయాన హరిత, శ్వేత వర్ణాల కలయికతో నడుమ ఎర్రని సూరీడు 24 కిరణాలతో చుట్టూ పసుపు పచ్చ గీత వుండేలా తయారైన పార్టీ పతాకను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఓ వికలాంగుని చేత ఆవిష్కరింపజేసి పార్టీ పేరును 'ప్రజారాజ్యం'గా హర్షధ్వానాల నడుమ చిరంజీవి ప్రకటించారు.

భ్రమల్లో వున్నాడు

చిరంజీవి రాజకీయం అంటే సినిమా అనుకొంటున్నాడు. ఎవరో వ్రాసి ఇస్తే తప్ప మాట్లాడలేని వ్యక్తి. సామాజిక న్యాయం అంటూ, మార్పు కోసం అంటూ రాజకీయ పార్టీ స్థాపించాడు. మార్పు అంటే ఏమిటి? దేనికి మార్పు. మాటలు కోటలు దాటుతున్నాయి. చేతల్లో ఏమి వసలేదు. తిరిగి అగ్రవర్ణాల వారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నాడు చిరంజీవి. అలాంటప్పుడు సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుంది. నక్సలిజం, తెలంగాణా రాష్ట్రంపై అవగాహన లేదు.



చాట్ల నరసింహారావు,
నగర కాంగ్రెస్ అధ్యక్షుడు

భూ పంపిణీని ప్రస్తావించలేదు!


చిరంజీవి రాజకీయాల్లోకి వచ్చి ప్రజారాజ్యం పార్టీని స్థాపించడాన్ని స్వాగతిస్తున్నాం. చిరంజీవి తన పార్టీ ఎజెండాను తెలియపరచాడు. ఇందులో ఎక్కడా పేదలకు సంబంధించి భూముల ప్రస్తావనేదీ లేదు. రాష్ట్రంలో ఎందరో పేదలు వుండేందుకు జానెడు స్థలంలేక అవస్థలు పడుతున్నారు. అలాంటి ప్రధానమైన సమస్య పట్ల చిరంజీవి ఒక్కమాట కూడా మాట్లాడక పోవడం విద్దూరంగా వుంది.



టి.పి.భానురాజు,
సిపిఎం జిల్లా కార్యదర్శి

రాష్ట్రంలోనూ తళుకు బెళుకుల రాజకీయం!

రాష్ట్రంలో రాజకీయ సందడి నెలకొనింది. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండడం, సినీస్టార్ చిరంజీవి చిత్రరంగాన్ని వీడి రాజకీయాల్లోకి వచ్చి ప్రజారాజ్యం పార్టీని స్థాపించడంతో అన్ని పార్టీలు పొత్తులు, కలయికల కోసం ఆరాట పడుతున్నాయి. ఎలాగైనా ప్రజలను ఆకట్టుకొని ఓట్లు దండుకొని గద్దెనెక్కేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ పరిస్థితులలో సినీ తారలు రాజకీయ పార్టీలలో చేరి అభిమానులను ఆకట్టుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. పలు పార్టీలు సినీ రంగంలోని వారికి వలవేసి తమవైపు తిప్పుకొనేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి. సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రావడం, రాజకీయ పార్టీలతో మమేకం కావడం ఈనాటిది కాదు. తమిళ సినీ రంగంలో ఎంజిఆర్, ఆంధ్రుల ఆరాధ్య నటుడు ఎన్టీఆర్‌లు రాజకీయ పార్టీలను స్థాపించడం, ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడం తెలిసిందే. వీరే కాకుండా పలువురు సినీ తారలు రాజకీయ వినీలాకాశంలో తమ తళుకుబెళుకులతో కొద్దో గొప్పో తమకున్న పేరు ప్రఖ్యాతులతో జనాన్ని ఆకట్టుకొని ఓట్లు రాబట్టుకొన్నారు. మొదటి నుంచి ఆంధ్ర రాష్ట్రంలో సినీ పరిశ్రమకు తెలుగుదేశం పార్టీతో సాంగత్యం ఎక్కువగా వుండేది. సూపర్‌స్టార్ కృష్ణ తదితరులు ఎన్టీఆర్‌తో విభేదించి కాంగ్రెస్ పార్టీలో చేరి ఆనాటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడమే కాక సినిమాలను తీశారు. తర్వాత సినీ తారల సందడి రాష్ట్ర రాజకీయాలలో కొంత తగ్గిందనే చెప్పాలి. ఇప్పుడు చిరంజీవి రాజకీయ రంగ ప్రవేశంతో తిరిగి సినీ తారలకు రాజకీయ వాసనలు సోకుతున్నాయి. తళుకు బెళుకుల తారల రాజకీయంపై పలువురి అభిప్రాయాలు దిగువనిస్తున్నాం.







ఓట్లు రావు

సినీరంగానికి చెందిన కళాకారులు రాజకీయాలలోకి రావడం, ఆయా పార్టీల తరపున ప్రచారం నిర్వహించడం అనేది అనాదిగా వస్తున్నదే. అయితే సినీతారలు వివిధ రాజకీయ పార్టీల తరపున ప్రచారం నిర్వహించినా, ఆయా పార్టీల్లో చేరినా సినీగ్లామర్ అనేది కొంతవరకే పని చేస్తుంది. ప్రజలకు క్రొత్తగా, ఇతర పార్టీలకు భిన్నంగా ఏమి చేయదలచారు, ఎలాంటి ప్రజాకర్షక పథకాలు ప్రవేశపెడతారనే దానిపైనే ప్రజల ఆదరణ వుంటుంది.



త్రావణ్, నెల్లూరు.

ఆకర్షణ వుంటుంది!

తమ అభిమాన కథానాయకులు, కథానాయకిలు, ఇతర నటులు ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరి ప్రచారానికి వచ్చినట్లయితే తప్పకుండా ఆ ప్రభావం అభిమానులపై వుంటుంది. తమ ఆరాధ్య నటులు ప్రజల్లోకి వచ్చినట్లయితే లభించే ఆదరణ, అభిమానాన్ని చూసి తీరాల్సిందే. జాతీయ పార్టీయైనా, ప్రాంతీయ పార్టీయైనా వాటికి సినీ గ్లామర్ తోడు, మద్దతు లేనిదే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రాణించే అవకాశం లేదు. ఎన్టీఆర్, ఎమ్జీఆర్‌లు దీనిని నిరూపించారు. జనరంజక పాలన అందించారు.



ఇ.వి.రామిరెడ్డి, అడ్వకేట్, నెల్లూరు.

పార్టీలకు బలం పెరుగుతుంది!



సినిమారంగానికి చెందినవారు రాజకీయాలలోకి రావడం క్రొత్తేమీకాదు. విశ్వవిఖ్యాత నటసార్వభౌములైన ఎన్టీరామారావు రాజకీయాలలోకి వచ్చి చరిత్ర సృష్టించాడు. తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ కాలం, ఈ కాలం అని కాదు. సినిమా యాక్టర్లు అంటే రాష్ట్రంలోని అధిక భాగం ప్రజలకు అభిమానం మెండుగా వుంది. అభిమానికి వెలకట్టలేం. ఏ రాజకీయ పార్టీ సానుభూతిపరులైనా, కార్యకర్తలైనా తమ వ్యక్తిగత అభిప్రాయానికి ఎక్కువ విలువ ఇస్తారు. అభిమాన కథానాయకులకే ఓటు వేస్తారు. సినీ యాక్టర్లు రాజకీయాలలోకి రావడం, రాజకీయ పార్టీలకు మద్దతుగా ప్రచారం నిర్వహించడం వల్ల తప్పకుండా ఓట్లు వస్తాయి. విజయానికి వీరి తోడ్పాటు ఎంతో లభిస్తుంది.

థూన్సీ, నెల్లూరు.

కులాల వారీగా గాలాలు

మొదటి పేజీ తరువ

సీటు కూడా వచ్చే అవకాశం లేదు. అందువల్ల కమ్మ కులం వారిని ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు ప్రారంభించాడు. విజయవాడ ఎమ్పీ, కమ్మ కులంలో అపరకుబేరుడు లగడపాటి రాజగోపాల్‌ను ఇందుకోసం పురమాయిస్తున్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కెవిపి రామచంద్రరావు ఈ పని మీద రాజగోపాల్ ఇంటికి వెళ్లి రహస్య సమావేశాలు నిర్వహించారు. కమ్మ కుల సంఘాలను రంగంలోకి దింపి, వారి ద్వారా కాంగ్రెస్ అనుకూల సభలు, కార్యక్రమాలు పెట్టి, కమ్మ కులంతో కాంగ్రెస్‌కు సంబంధాలు తెగిపోలేదని గ్రామస్థాయి ఓటర్లకు సందేశం పంపాలన్నది ఈ సమావేశాల అంతర్యం. అందుకోసం కమ్మ సంఘాలు ఏ కోరిక కోరినా తీర్చేందుకు సిద్ధంగా వున్నాడు ముఖ్యమంత్రి.

యాదవ, గౌడ వంటి కీలకమైన బిసి కులాల విషయంలో కూడా ఇదే మాస్టర్ గాలాలు వేసుకు తున్నాడు ముఖ్యమంత్రి. ఆయా కులాలలోని ముఖ్యులను పిలిపించి మచ్చిక చేసుకొంటున్నాడు. రేపటి ఎన్నికలలో ప్రతి జిల్లాలో మీకు కనీసం ఒకటి రెండు టిక్కెట్లు ఇస్తానని నమ్మబలుకు తున్నాడు.

మొత్తం మీద రాష్ట్ర రాజకీయం మొత్తం కులాల మయమైపోతున్నది. ఎన్నికలకు ఆరు నెలల ముందు తమ కులం పట్ల ప్రధాన రాజకీయ పార్టీలలో ఇంత ప్రేమ పుట్టుకొని రావడానికి ఎవరు కారణమో తెలుసుకోలే నంత అమాయకులు కారు ఆ కులాల వారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు



విద్వాన్ శ్రీ **చిగురువాడ పద్మనాభం** M.A.,గారు

ఉపాధ్యాయ దినోత్సవమున హైదరాబాదు రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమములో

రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ॥ డాక్టర్ **వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి** గారి

చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకొన్న

సందర్భముగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...

మోపూరు వేణుగోపాలయ్య M.A.
(Retd. H.O.D VRC, Nellore)

పైనంపురం రవీంద్రబాబు B.sc., B.Ed.
(Teacher, MPUPS Thotapalliguduru Mandal)

దండిగుంట ఉమామహేశ్వరి M.A, B.Ed.
(Teacher, MPPS Chittamuru Mandal)

మోపూరు కళావతి M.A.,
(Lecturer, VRC, Nellore)

పైనంపురం కమల B.sc.,M.A.,M.Ed,
(Teacher,municipal corporation Nellore)

దండిగుంట ప్రసన్నలక్ష్మి B.A, D.Ed.,
(Teacher, MPPS Nellore rural Mandal)

మల్లేపద్ది గిరిజ M.A,
(Teacher, Ratnam School, Nellore)

జమీన్‌రైతు

పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

జీవిత చందా రూ.1000లు
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు

PRIYADARSHINI INSTITUTE OF TECHNOLOGY

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU, Hyd)
Ramachandrapuram, Tirupati.

COURSES OFFERED : ECE-60, CSE-60, EEE-60, IT-60

ADMISSIONS ARE IN PROGRESS FOR THE ACADEMIC YEAR 2008-09

SALIENT FEATURES:

- Highly Qualified and Experienced Faculty
- State of the Art Infrastucture
- Soft skills and Placement Training
- Bus Facility

All Centralized A/c Laboratories and Class-rooms

Our Other Institutions:

1. Priyadarshini College of Engineering, Nellore.
2. Priyadarshini College of Engineering, Sullurpet.
3. Priyadarshini MCA and MBA Colleges, Nellore.


EAMCET COUNSELLING CODE : PDIT

CONTACT FOR MANAGEMENT/ NRI SEATS
94402 77796/ 97 - 98661 75115

P. Subbarami Reddy
Chairman

P.V. Sreenatha Reddy
Executive Secretary

కోమిట్ల గ్రూపు సంస్థల అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు





భార్య : రమ కిని కుమార్తె : త్రిష

తల్లిదండ్రులు : డాక్టర్ కోమిట్ల సత్యనారాయణరెడ్డి - నిర్మలాదేవి

బాబాయి - పిన్నమ్మ : కోమిట్ల విజయ ప్రసాద్‌రెడ్డి - గిరిజ

తమ బేధార్యము, కరుణతో వందలాది కుటుంబాలలో వెలుగులు నింపుతున్న
మంచి మనిషి, కోమిట్ల గ్రూపు సంస్థల అధినేత
శ్రీ **రెనిల్ కుమార్‌రెడ్డి కోమిట్ల** గారి
(14-09-2008) పుట్టిన రోజును పురస్కరించుకొని
ప్రేమ పూర్వక **శుభాకాంక్షలు.**

కోమిట్ల బస్ సర్వీస్ సిబ్బంది
ఎం. శ్రీధర్‌రెడ్డి, చల్లా రాధాకృష్ణారెడ్డి, పోలంరెడ్డి శరత్‌కుమార్‌రెడ్డి
కప్పా రఘురామరాజు, బాలిశెట్టి శ్రీనివాసులు, కొండూరు జనార్దనరెడ్డి
కె. లోకేష్, యస్. మహేందర్‌రెడ్డి, నారసరెడ్డి కృష్ణారెడ్డి
మరియు డ్రైవర్లు, కండక్టర్లు.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.